# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 160, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 17 - ఆగష్టు - 2024

## కోల్‌కతా వైద్యురాలి కేసు.. సీబీఐకి మమతా అల్టిమేటం

**కోల్‌కతా హత్యాచారం**

**కోల్‌కతా ప్రభుత్వ వైద్య విద్యాసంస్థ ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆవరణలో అత్యాచారం, ఆపై హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోంది.**



కోల్‌కతా హత్యాచారం కోల్‌కతా ప్రభుత్వ వైద్య విద్యాసంస్థ ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ హాస్పిటల్ ఆవరణలో అత్యాచారం, ఆపై హత్య జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. కామాంధుల కర్కశత్వానికి ఓ యువ వైద్యురాలు బలైంది. సమాజం తలదించుకోవాల్సిన మిగతా..2లో

## రష్యాలోని పట్టణాన్ని ఆక్రమించిన ఉక్రెయిన్

సుద్జా పట్టణం తమ నియంత్రణలోనే ఉందని ప్రకటన

టౌన్ లో మిలటరీ కమాండర్ కార్యాలయం ఏర్పాటుకు ప్రయత్నాలు

సుద్జాకు 45 కి.మీ. దూరంలోని గ్లుష్కోవ్ వైపుగా కదులుతున్న ఉక్రెయిన్ ఆర్మీ




రష్యా భూభాగంలోకి ఇప్పటికే అడుగుపెట్టిన తమ బలగాలు ప్రస్తుతం ఓ కీలక పట్టణాన్ని స్వాధీనం చేసుకున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్ స్కీ ప్రకటించారు. ఉక్రెయిన్ బలగాలు రష్యా సరిహద్దు దాటి కస్క్ ప్రాంతంలోకి ప్రవేశించిన తర్వాత సుద్జా టౌన్ ను ఆక్రమించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఈ రష్యన్ టౌన్ పూర్తిగా తమ నియంత్రణలోనే ఉందన్నారు. ఇక్కడ ఉక్రెయిన్ మిలటరీ కమాండర్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు జెలెన్ స్కీ వివరించారు.

## పారిస్ ఒలింపిక్స్ క్రీడా చరిత్రలో మేలిమలుపు



**పారిస్ ఒలింపిక్స్ భారతదేశ క్రీడా చరిత్రలో ఓ మేలిమలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.**

**ఇవాళ ఆయన ఢిల్లీలో ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులతో సమావేశమయ్యారు.**

పారిస్ ఒలింపిక్స్ భారతదేశ క్రీడా చరిత్రలో ఓ మేలిమలుపు అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆయన ఢిల్లీలో ఒలింపిక్స్‌లో పాల్గొన్న క్రీడాకారులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పతాకాలు గెలుచుకున్న అందరికీ ముందుగా అభినందనలు తెలిపారు. క్రీడాకారులంతా శక్తి వంచన లేకుండా పోరాడటం గర్వకారణంగా ఉందని అన్నారు.

మిగతా..2లో

## పాత మిత్రుడితో గొప్ప సమావేశం

**ఇవాళ నా పాత స్నేహితుడితో సమావేశం గొప్పగా జరిగింది**

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే.**

**దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.**




అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు.'అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశం గొప్పగా జరిగింది. ఆర్థికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని దృష్టిలో ఉంచుకుని మేధావులు, పారిశ్రామిక దిగ్గజాలు సభ్యులుగా ఏపీ ప్రభుత్వం ఓ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తోంది. ఈ టాస్క్ ఫోర్స్ కు నటరాజన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్ గా వ్యవహరిస్తారని సంతోషంగా ప్రకటిస్తున్నాను. అంతేకాదు, అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటీటివ్ నెస్ (జీఎల్ సీ)లో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించింది. ఇక, విశాఖలో టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు గల అవశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించాం. ఏపీని ఇతర ప్రాంతాలతో మరింతగా అనుసంధానించేలా ఎయిరిండియా, విస్తారా విమానయాన సేవల విస్తరణ పైనా వివిధ రంగాల్లో భాగస్వామ్యంపైనా చర్చించాం' అని సీఎం వివరించారు. కాగా, ఈ సమావేశంలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్‌కి పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా పలు శాఖల్లో కొత్త పాలసీల రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.ఈ క్రమంలో నేడు(శుక్రవారం) చంద్రబాబుతో టాటా గ్రూప్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ భేటీ అయ్యారు. ఉదయం 10.30 గంటలకు వీరి సమావేశం ప్రారంభమైంది. విశాఖలో టీసీఎస్ డెవలెప్‌మెట్ సెంటర్ ఏర్పాటుపై టాటా గ్రూపు చైర్మన్ నటరాజన్‌తో చర్చించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ట్వీట్టర్‌లో తెలిపారు. ఏపీలో ఎయిర్ ఇండియా,

## 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం

**పెట్టుబడి దారులకు గమ్యస్థానంగా ఏపీ! మంత్రి లోకేష్**

**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు.**



గుంటూరు, : రాష్ట్రంలో అన్న క్యాంటీన్‌లు నిన్న(గురువారం) పున:ప్రారంబమయ్యాయి. ఈ సందర్భం మంత్రి నారా లోకేష్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే అన్న క్యాంటీన్లు ప్రారంభించామని తెలిపారు. 2019 సెప్టెంబర్ వైసీపీ కూడా అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం అని చెప్పారన్నారు. అయితే సర్వే ర్యాలీలో జగన్ రెడ్డి ఫోటో వెయ్యడానికి వేల కోట్లు ఖర్చు చేశారని..అలాంటిది అన్న క్యాంటీన్లకు నిధులు లేవు అని చెప్పారని మండిపడ్డారు. రూ. 200 కోట్లతో అన్న క్యాంటీన్లను నడపించవచ్చారు. సర్వే రాళ్ళ కోసం ఖర్చు చేసిన డబ్బుతో 3 ఏళ్లు అన్న క్యాంటీన్లు నడిపించచ్చన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు పేదవారిని అవమానించారన్నారు. పేద ప్రజల కోసం ఎవరు పని చేస్తున్నారు అనేది ప్రజలు పరిశీలించాలని తెలిపారు. మంగళగిరి నియోజవర్గం చేనేత వర్గాలకు జీఎస్టీ తొలగింపుకు కసరత్తు చేస్తున్నామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.కాగా.. స్వాతంత్ర్యదినోత్సవం రోజు గుడివాడలో ముఖ్యమంత్రి

## లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు



**విర్రవీగిన వారికి ప్రజలు వాత పెట్టారన్న మంత్రి**

**గౌతు లచ్చన్నకు కులం, మతం లేవని వ్యాఖ్య**

సర్దార్ గౌతు లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గౌతు లచ్చన్న 115వ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన శ్రీకాకుళం జిల్లాలోని లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బడుగు బలహీన వర్గాలకు లచ్చన్న చేసిన సేవలను మంత్రి గుర్తుచేసుకున్నారు. రైతుల కోసం ఆయన శ్రీకాకుళం మిగతా..2లో

## అయ్యన్న భాషకు మనస్తాపం చెందా

**ఎన్ని కేసులు పెట్టినా భయపడను: విచారణ అనంతరం జోగి రమేశ్**

**చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు హాజరైన జోగి రమేశ్**



గుంటూరు, : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డిపై ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడిన భాషకి మనస్తాపం చెందానని మాజీ మంత్రి జోగి రమేష్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తిని అసభ్యంగా మాట్లాడటం సమంజసంగా లేదన్నారు. ఈ కారణంతోనే చంద్రబాబు ఇంటి వద్ద నిరసన తెలిపానని వివరణ ఇచ్చారు. ఆ కేసులో పోలీసులు తనకు నోటీసులు ఇచ్చారని... పోలీసులకు పూర్తి సమాచారం ఇచ్చానన్నారు.నోటిఫికేషన్ ఇచ్చిన భూమి మాత్రమే తన కుమారుడు కొనుగోలు చేశారన్నారు. పదవులు రానివారు పదవుల కోసం తనను తిడున్నారని మండిపడ్డారు. "ఏదైనా కక్ష్య ఉంటే నాపై చూపించుకోండి. పిల్లల జోలికి ఎందుకు.. నేను ఎటువంటి తప్పు చేయలేదు" మిగతా..2లో

## ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం

**ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.**

**రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారం నాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు.**



అమరావతి, : ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్‌వి-డీ3 విజయం దేశానికి గర్వకారణం అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం సంతోషదాయకమంటూ శుక్రవారం నాడు డిప్యూటీ సీఎం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ వాహక నౌక నింగిలోకి దూసుకుపోయి ఈవోఎస్-8 ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిందన్నారు. మన అంతరిక్షరంగ నిపుణులు దేశంకోసం ఎంతగానో తపించి ఉపగ్రహాలను రూపొందించి కక్ష్యలోకి ప్రవేశపెడుతున్నారన్నారు. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వాతలపై మిగతా..2లో

## బీజేపీలో.. బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధం!




**బీజేపీలో బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని అన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్.**

**ఇప్పటివరకు దీనికి సంబంధించిన చర్చ కూడా బీజేపీలో జరగలేదని అన్నారు.**

బీజేపీలో బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని అన్నారు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్. ఇప్పటివరకు దీనికి సంబంధించిన చర్చ కూడా బీజేపీలో జరగలేదని అన్నారు.ఈ విధంగా బీఆరెస్ నేతలు అనుకుంటున్నారేమో.? అవే మాటలను యధావిధిగా కాంగ్రెస్ నేతలు ఇప్పుడు తిరిగి చెప్తున్నారని ఈటల అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల రుణమాఫీని మమా అనిపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు

**మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై కేటీఆర్ వివాదాస్పద వ్యాఖ్యలు**

**తాజాగా తన కామెంట్స్‌ను వెనక్కి తీసుకున్న బీఆర్ఎస్ నేత**

**మహిళలను కించపరిచే ఉద్దేశం తనకు లేదన్న కేటీఆర్**

**అలాగైతే.. మా ఆడబిడ్డ జైల్లో ఉండేదా?: కేటీఆర్**




స్వాతంత్ర్య దినోత్సవం నాడు పార్టీ నేతల సమావేశంలో చేసిన కామెంట్స్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వెనక్కి తీసుకున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై ఆయన తాజాగా స్పందించారు. యథాలాపంగా చేసిన కామెంట్స్‌కు విచారం వ్యక్తం చేస్తున్నట్టు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు చేశారు. మహిళలను కించపరిచే ఉద్దేశం తనకు ఎప్పుడూ లేదని అన్నారు.

"నిన్న పార్టీ సమావేశంలో యథాలాపంగా చేసిన వ్యాఖ్యల వల్ల మా సోదరీమణులకు మనస్తాపం కలిగితే, నేను విచారం వ్యక్తం చేస్తున్నాను. నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు." అని ఎక్స్ వేదికగా కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు.

నిన్నటి పార్టీ నేతల మీటింగ్‌లో కేటీఆర్ ఏమన్నారంటే..

ఉచితంగా బస్సుల్లో వెళ్తున్న కొందరు కూరగాయలు అమ్మడం, బ్రష్ చేయడం, వెల్లుల్లి ఒలుస్తూ, కుట్లు వేస్తూ కనిపించడంపై కేటీఆర్ స్పందించారు. కుట్లు, అల్లికలే కాదు, అవసరమైతే డ్యాన్సులు కూడా చేసుకోండని అన్నారు.

## 'అగ్నిమ్యాన్'కు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు




- తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- 'అగ్నిమ్యాన్'(అగ్ని క్షిపణి పితామహుడు)గా పేరొందిన అగ్ని క్షిపణుల రూపకర్తగా గుర్తింపు పొందిన ప్రముఖ డీఆర్డీఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ (84) హైదరాబాద్‌లో ఆగస్టు 15న తుదిశ్వాస విడిచారు.

'అగ్నిమ్యాన్'(అగ్ని క్షిపణి పితామహుడు)గా పేరొందిన అగ్ని క్షిపణుల రూపకర్తగా గుర్తింపు పొందిన ప్రముఖ డీఆర్డీఓ శాస్త్రవేత్త డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ (84) హైదరాబాద్‌లో ఆగస్టు 15న తుదిశ్వాస విడిచారు.ఈ మేరకు డాక్టర్ రామ్ నారాయణ్ అగర్వాల్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎస్ శాంతి కుమారి మిగతా..2లో

## రష్యాలోని పట్టణాన్ని ఆక్రమించిన ఉక్రెయిన్




ఇది తమకు రష్యా సైనికులపై చెప్పుకోదగ్గ విజయమని తెలిపారు. సుద్జా జనాభా 5 వేల పైచిలుకు ఉంటుందని, ఈ పట్టణం స్వాధీనంలోకి రావడంతో ఇక్కడికి 45 కి.మీ. దూరంలోని గ్లుష్కోవ్ పై ఉక్రెయిన్ బలగాలు కన్నేసినట్లు తెలుస్తోంది. సుద్జాపై పట్టుకోల్పోయిన తర్వాత రష్యా అప్రమత్తమైంది. ముందుకు వస్తున్న ఉక్రెయిన్ బలగాలను అడ్డుకోవడానికి ఓవైపు చర్యలు చేపడుతూనే గ్లుష్కోవ్ ప్రాంతంలోని ప్రజలను ఖాళీ చేయిస్తోంది. ఈమేరకు కర్స్క్ గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. సుద్జా నుంచి ఉక్రెయిన్ బలగాలు ముందుకే వస్తున్నట్లు కర్స్క్ గవర్నర్ తాజా ఆదేశాల ద్వారా తెలుస్తోంది. మరోవైపు, ఉక్రెయిన్ డ్రోన్ దాడిలో రష్యాలోని బొరిసోగ్లెబ్స్క్, సావస్లీకా వైమానిక స్థావరాల్లోని రెండు హ్యాంగర్లు దెబ్బతిన్నట్లు శాటిలైట్ చిత్రాలతో బయటపడింది.

## అయ్యన్న భాషకు మనస్తాపం చెందా



అని స్పష్టం చేశారు. రాజకీయాలలో విలువలు, విశ్వసనీయత అవసరమన్నారు. పరుష పదజాలం తాము ఉపయోగిస్తే ప్రజలు ఎలాంటి తీర్పు ఇచ్చారో చూస్తున్నామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధంగా ముందుకు వెళ్తే తప్పకుండా ఇలాంటి తీర్పుని ఎదుర్కోవాల్సిందే అని హెచ్చరించారు. తప్పకుండా చరిత్ర పునవృతం అవుతుందన్నారు. న్యాయపరంగా ఈ కేసులను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని మాజీ జోగి రమేష్ వెల్లడించారు.కాగా.. ఈరోజు మంగళగిరి రూరల్ స్టేషన్‌కు జోగి రమేష్ వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పై దాడి కేసులో జోగి రమేష్‌ను విచారణ నిమిత్తం పోలీసులు పిలిచారు. నాలుగు రోజుల నుంచి వాయిదా లు వేస్తున్న జోగి రమేష్.. ఈరోజు డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరయ్యారు.వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నివాసంపై మాజీ మంత్రి జోగి రమేశ్ దాడి చేసిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున తన అనుచరులతో వెళ్లిన జోగి రమేశ్... బాబు నివాసంపై దాడికి యత్నించారు. ఈ ఘటనకు సంబంధించి మంగళగిరిలోని పీఎస్ లో విచారణకు జోగి రమేశ్ హాజరయ్యారు. తనతోపాటు ఘటన సమయంలో వినియోగించిన కారు, ఫోన్ ను తీసుకొచ్చారు. పోలీసుల విచారణ అనంతరం మీడియాతో జోగి రమేశ్ మాట్లాడుతూ... ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తానని తెలిపారు. కేవలం నిరసన తెలిపేందుకు మాత్రమే తాను చంద్రబాబు నివాసం వద్దకు వెళ్లానని చెప్పారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు సూపర్ సిక్స్ పథకాలను ఎప్పుడు అమలు చేస్తారని చూస్తుంటే... చంద్రబాబు, లోకేశ్ మాత్రం రెడ్ బుక్ అమలు చేసే పనిలో ఉన్నారని మండిపడ్డారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడే ప్రసక్తే లేదని చెప్పారు. తనపై చంద్రబాబు కక్షసాధింపులకు దిగారని అన్నారు. తన కుమారుడిని కూడా అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 'అగ్నిమ్యాన్'కు అధికార లాంఛనాలతో అంతక్రియలు



ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్‌లో ఆగస్టు 17వ తేదీ శనివారం నాడు వీరి అంత్యక్రియలు జరగనున్నాయి. రక్షణ రంగంలో అగర్వాల్ చేసిన సేవలకు గుర్తింపుగా 1990లో పద్మశ్రీ , 2000లో పద్మభూషణ్ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. 1983లో భారత ప్రభుత్వం ప్రారంభించిన అత్యంత ప్రతిష్టాత్మక భారత్ మిస్సైల్ కార్యక్రమంలో డా. అరుణాచలం, డా. ఏ.పీ.జె. అబ్దుల్ కలాం లతో కలిసి డా. ఆర్.ఎం. అగర్వాల్ పనిచేశారు.హైదరాబాద్ లో అడ్వాన్స్ సిస్టమ్స్ లాబరేటరీ (ఏఎస్ఎల్)వ్యవస్థాపక డైరెక్టర్ గా కూడా అగర్వాల్ పనిచేశారు. 2005లో డిఫెన్స్ రీసర్చ్, డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) లో విశిష్ట శాస్త్రవేత్తగా పదవీ విరమణ చేసిన అగర్వాల్ హైదరాబాద్ లో నివాసం ఏర్పరచుకొని చివరి వరకు రక్షణ రంగానికి సేవలందించారు. భారత లాంగ్ రేంజ్ మిస్సైల్ టెక్నాలజీ రంగంలో దేశం స్వయం ప్రతిపత్తి సాధించడంలో విశేష సేవలందించిన అగర్వాల్ అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారు

నుంచి చెన్నై వరకు పాదయాత్ర చేశారని, సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప నేత గౌతు లచ్చన్న అని కొనియాడారు. ఐదుసార్లు ప్రజాప్రతినిధిగా గెలుపొందిన గౌతు లచ్చన్నకు కులం, మతం లేవన్నారు. ఆయన అందరి వాడని చెప్పారు.తమలాంటి నాయకులకు గౌతు లచ్చన్న ఆదర్శమని, ఆయన ఆశయ సాధన కోసం తామంతా కలిసి పనిచేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు. ఎన్జీ రంగాకు శిష్యుడిగా రాజకీయం చేసిన లచ్చన్న.. ఎన్జీ రంగా కోసం తన పదవినే త్యాగం చేశారని గుర్తుచేశారు. అలాంటి గొప్ప నేతను అధికార మదంతో వైసీపీ నేతలు అవమానించారని ఆరోపించారు. లచ్చన్నకు సర్దార్ బిరుదు ఇవ్వలేదంటూ కారుకూతలు కూశారని విమర్శించారు. లచ్చన్నను అవమానించిన వైసీపీ నేతలకు గత ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పారని మంత్రి పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజీకి తమ ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న పేరు పెట్టిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## బీజేపీలో.. బీఆరెస్ విలీనం అనేది శుద్ధ అబద్ధం!

రుణమాఫీ అని చెప్పింది.కానీ పూర్తి స్థాయిలో ఇప్పటివరకు చేయలేదని, కాబట్టి సీఎం ప్రజల్ని, రైతుల్ని మోసం చేసినట్లేనని ఈటల వ్యాఖ్యానించారు.హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే తాము ఊరుకునేది లేదని, ఇలా ఇష్టారీతిన కూలగొట్టే అధికారం వారికి ఎవరిచ్చారని మండిపడ్డారు. %ఖీూ% పరిధిలో ఉన్నటువంటి భూములు ప్రభుత్వానివి కాదనీ.. అవి రైతుల భూములని అన్నారు. అయితే బీజేపీ గ్రాఫ్ పడిపోయిందని కొందరు మాట్లాడుతున్నారని, కానీ బీజేపీ గ్రాఫ్ రోజురోజుకి పెరుగుతుందే తప్ప పడిపోలేదని వెల్లడించారు.

## ఎస్ఎస్ఎల్వి-డీ3 విజయవంతం కావడం సంతోషదాయకం



ఈ ఉపగ్రహం పర్యవేక్షించడం సమాజానికి ఎంతో ప్రయోగజన కరమన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసిన శాస్త్రవేత్తలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంతరిక్షం రంగంలో దేశానికి గర్వకారణమయ్యే విషయాలతో మన కీర్తిని ఎప్పటికప్పుడు ఇనుమడింపచేస్తున్నారని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.కాగా..ఎస్-ఎస్ఎల్వీ డీ-3 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోటలోని షార్ రాకెట్ ప్రయోగ కేంద్రం నుంచి సరిగ్గా ఈ ఉదయం 9.17 గంటలకు ఈవోఎస్-08 భూ పరిశీలన శాటిలైట్‌ని మోసుకొని రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఎస్ఎస్ఎల్వీ-డీ3-ఈవోఎస్8 మిషన్‌లో ఇది మూడవది, చివరి ప్రయోగం. దీంతో శాస్త్రవేత్తల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎస్ఎస్ఎల్వీ-డీ3 రాకెట్ బరువు 119 టన్నులు, ఎత్తు 34 మీటర్లు, వెడల్పు 2 మీటర్లుగా ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 475 కి.మీ ఎత్తున శాటిలైట్‌ని కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా డిజైన్ చేశారు. ఈవోఎస్-08 శాటిలైట్ బరువు 175.5 కిలోలు. శాటిలైట్‌లో మూడు పే లోడ్స్‌ని ఇస్రో శాస్త్రవేత్తలు అమర్చారు. భూ పరిశీలన, విపత్తు పర్యవేక్షణ, పర్యావరణ పరిరక్షణ, రక్షణ రంగానికి సంబంధించిన సేవల కోసం ఈ శాటిలైట్‌ను రూపొందించారు. ఏడాది కాలం సేవలు అందించేలా దీనిని రూపకల్పన చేశారు.ఎస్ఎస్ఎల్వీ-డీ 3 ప్రయోగం విజయవంతమవడంపై ఇస్రో చీఫ్ సోమనాథ్ స్పందించారు. సంతా సవ్యంగా జరిగిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఎల్వీ-డీ3/ఈవోఎస్-08 (%ూూూం-ణ3/జుూూ%-08) చిన్న-లిఫ్ట్ లాంచ్ వెహికల్ అని, ఈ మిషన్‌లో మూడవ ప్రయోగమైన ఇది విజయవంతంగా పూర్తయిందని సోమనాథ్ వెల్లడించారు. అంచనాల్లో ఎలాంటి మార్పులు లేకుండా ప్రణాళిక ప్రకారం ఉపగ్రహాన్ని ఖచ్చితమైన కక్ష్యలో ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. "పూర్తిస్థాయిలో ట్రాకింగ్ చేసిన తర్వాత తుది కక్ష్య తెలుస్తుంది. అయితే ప్రస్తుత సంకేతాల ప్రకారం ప్రతిదీ ఖచ్చితంగా జరుగుతోంది. ఈవోఎస్-08 ఉపగ్రహంతో పాటు ఎస్ఆర్-08 ఉపగ్రహం కూడా కక్ష్యలోకి చేరుకుంది. ఎస్ఎస్ఎల్వీ-డీ3 బృందానికి, ప్రాజెక్ట్ బృందానికి నా అభినందనలు" సోమనాథ్ తెలిపారు.

# పాత మిత్రుడితో గొప్ప సమావేశం




విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ అంశాలపై చర్చించామన్నారు.అనంతరం సీఎం సమావేశం వివరాలను ట్విట్టర్‌లో వెల్లడించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చించినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సీఎం చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్ గా టాస్క్ ఫోర్స్ ఉంటుందన్నారు. 2047 నాటికి ఏపీని నెంబర్ 1 రాష్ట్రంగా చేసే లక్ష్యంతో విజన్ 2047 రూపొందిస్తున్నట్లు తెలిపారు. అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు టాటా గ్రూప్‌నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ సంస్థ ఏర్పాటులో టాటా గ్రూప్ భాగస్వామ్యం కానుందని తెలిపారు. రాష్ట్రంలో సోలార్, టెలికమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై టాటా గ్రూప్ చైర్మనతో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు.ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ టాటా సన్స్ ప్రతినిధి బృందంతో సమావేశం కావడం తెలిసిందే. దీనిపై ఆయన సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "అమరావతిలో ఇవాళ నా పాత స్నేహితుడు టాటా సన్స్ చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో సమావేశం గొప్పగా జరిగింది. ఆర్థికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ని దృష్టిలో ఉంచుకుని మేధావులు, పారిశ్రామిక దిగ్గజాలు సభ్యులుగా ఏపీ ప్రభుత్వం ఓ టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేస్తోంది. ఈ టాస్క్ ఫోర్స్ కు నటరాజన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్ గా వ్యవహరిస్తారని సంతోషంగా ప్రకటిస్తున్నాను. అంతేకాదు, అమరావతిలో సీఐఐ ఏర్పాటు చేయనున్న సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్షిప్ ఆన్ కాంపిటీటివ్ నెస్ (జీఎల్ సీ)లో భాగస్వామిగా ఉండేందుకు టాటా గ్రూప్ అంగీకరించింది. ఇక, విశాఖలో టీసీఎస్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు గల అవకాశాలపై కూడా నేటి సమావేశంలో చర్చించాం. ఏపీని ఇతర ప్రాంతాలతో మరింతగా అనుసంధానించేలా ఎయిరిండియా, విస్తారా విమానయాన సేవల విస్తరణ పైనా... వివిధ రంగాల్లో భాగస్వామ్యంపైనా చర్చించాం" అని చంద్రబాబు వివరించారు. కాగా, ఈ సమావేశంలో ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ కూడా పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ శుక్రవారం భేటీ అయ్యారు. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై ఇరువరు చర్చించారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై మాట్లాడారు. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో ఈ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు కానుంది.ఈ టాస్క్ ఫోర్స్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటారు. ఇక టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో చైర్మన్‌గా ఉండనున్నారు. 2047 నాటికి ఏపీని నెంబర్ 1 రాష్ట్రంగా నిలిపే లక్ష్యంతో విజన్ 2047 రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తోంది. దీనిలో భాగంగా పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది. అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సంస్థ ఏర్పాటులో టాటా గ్రూప్ భాగస్వామి కానుంది.ఇక విశాఖలో టీసీఎస్ డెవల్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఏపీలో ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్ విస్తరణ అంశాలపై టాటా గ్రూప్ చైర్మన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. రాష్ట్రంలో సోలార్, టెలికమ్యునికేషన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుపై సీఎం చర్చించారు.

# నా అక్కచెల్లమ్మలను కించపరిచే ఉద్దేశం ఎప్పుడూ లేదు



తాము తప్పు అని అనడం లేదని.. బస్సులు పెంచండని, అవసరమైతే ఒక్కొక్కరికి ఒక్కో బస్సు కేటాయించండంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు.'బీఆర్ఎస్ బీజేపీలో విలీనమవుతుందని, చీకట్లో ఒప్పందాలు చేసుకున్నామని ప్రచారం చేస్తున్నారు. మాకు వాళ్లతో ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడబిడ్డ 150 రోజులుగా జైల్లో ఉండేదా? పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, కవిత సోదరుడిగా న్యాయవాదులతో మాట్లాడేందుకు, అక్కడి విషయాలు తెలుసుకునేందుకు ఢిల్లీకి వెళ్తే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి బీజేపీతో కాంగ్రెస్ లోపాయికారీ ఒప్పందాల వల్లే ఆ పార్టీ నేత ఒక్కరు కూడా జైల్లో లేడు. కేసీఆర్ టీఆర్ఎస్ పెట్టిన నాటి నుంచి పార్టీ మాయం కావాలని కోరుకుంటున్నవారు అనేకమంది ఉన్నారు. అలాంటి వారే కనుమరుగయ్యారు తప్ప 24 ఏళ్లుగా పార్టీ విజయవంతంగా కొనసాగుతోంది. మరో 50 ఏళ్లు కూడా కొనసాగేలా బలంగా తయారు చేసుకుందాం'అని మాజీమంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు గురువారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

### మంచి రేవంత్ ఖాతాలో..చెడు కేసీఆర్ ఖాతాలో

'మంచిని తన ఖాతాలో వేసుకుని, చెడును మాత్రం కేసీఆర్ ఖాతాలో వేయడం, కేసీఆర్ చేసిన పనులను తన క్రెడిట్‌గా చెప్పుకోవడం రేవంత్‌కు అలవాటు అయింది. కేసీఆర్ పూర్తి చేసిన సీతారామ ప్రాజెక్టును తామే కట్టినట్లుగా రిబ్బన్ కటింగ్‌లు చేస్తున్నారు. కానీ ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీల విషయంలో రేవంత్ మాట తప్పిన తీరును యువత, రైతులు, మహిళలు, వృద్ధులు ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నారు. పీఆర్ స్టంట్లతో ప్రజలను రేవంత్ ఎక్కువకాలం గందరగోళానికి గురి చేయలేరు. అడ్డగోలు హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ప్రశ్నించడం మొదలు పెడతారు. మనం కూడా వాటిని ఉప ఎన్నికల్లో ప్రజల ముందుకు తీసుకెళ్లాలి. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నేతలు ప్రజల్లో తిరిగే పరిస్థితి ఉండదు. కొందరు సీనియర్ నాయకులకు పార్టీ మేలు చేసినా వెళ్లిపోయారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు విషయంలో స్పీకర్ కావాలనే జాప్యం చేస్తున్నారు. స్టేషన్ ఘనపూర్ ఉప ఎన్నిక రావడం ఖాయం..'అని కేటీఆర్ అన్నారు.

### పాలనలో రేవంత్ సోదరుల జోక్యం

'ప్రజలు ఎన్నుకుంటే పదవుల్లోకి వచ్చిన మాపై కుటుంబ పాలన అని నిందలు వేశారు. తప్పుడు ప్రచారం చేశారు. కానీ రేవంత్ సోదరులు ఏ హోదాలో పాలనలో జోక్యం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నిండా ఆయన సోదరులే కనిపిస్తున్నారు. ఓ తమ్మునితో రేవంత్ అమెరికాలో ఒప్పందం చేసుకుంటే, మరో తమ్ముడు ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్నాడు. రేవంత్ బావమరిది సృజన్ కంపెనీకి రూ. 1,000 కోట్ల టెండరు పనులు అప్పగించారు..'అని కేటీఆర్ ఆరోపించారు.

### కేసీఆర్ పాలనలో బస్సుల్లో తన్నుకున్నారా?

'బస్సుల్లో ఎల్లిపాయలు ఏరితే తప్పా అని మంత్రి సీతక్క అంటోంది. తప్పని మేం అనలే.. కుట్లు, అల్లికలు కూడా తప్పుకాదు. అందుకే బస్సులు పెట్టారని మాకు తెలియదు. ఎక్కువ బస్సులు లేక తన్నుకుంటున్నరని అన్నాం. మనిషికో బస్సు పెట్టండి. అందులో కుట్లు, అల్లికలు అవసరమైతే బ్రేక్ డాన్సులు చేయండి. కేసీఆర్ పాలనలో బస్సుల్లో తన్నుకున్నారా?.'అని మాజీమంత్రి ప్రశ్నించారు.

### స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదే

మహోన్నత వ్యక్తుల పోరాటం, త్యాగాలు, పట్టుదల ఫలితంగా దేశానికి వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని కేటీఆర్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో గురువారం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భారత స్వాతంత్ర్య పోరాటం కుల, మత, వర్గాలన్నింటికీ అతీతంగా జాతి యావత్తును ఒక్క తాటిపై నిలిపిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, జగదీశ్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పారిస్ ఒలింపిక్స్ క్రీడా చరిత్రలో మేలిమలుపు



పారిస్ ఒలింపిక్స్‌తో భారత క్రీడారంగంలో చాలా మార్పులు వస్తాయని తెలిపారు. క్రీడా రంగానికి బడ్జెట్‌లో ఏటా నిధులు పెంచుతున్నామని పేర్కొన్నారు.భారత్‌లో 2036లో ఒలింపిక్స్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. కేవలం 21 ఏళ్ల వయసులోనే రెజ్లర్ అమన్ కాంస్య పతకాన్ని సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఇక షూటింగ్‌లో మను బాకర్ అద్భుతం చేసిందని ఏకంగా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు కైవసం చేసుకున్న తొలి మహిళగా చరిత్ర సృష్టించిందని అన్నారు. అదేవిధంగా జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా మరోసారి ఒలింపిక్ మెడల్ సాధించి యువతకు రోల్ మోడల్ అయ్యాడని అన్నారు. ఇక రెజ్లర్ వినేష్ ఫోగట్ ఫైనల్‌లోకి వెళ్లి చరిత్ర సృష్టించిందని ఆమె పోరాటం అనన్యసామాన్యమని కొనియాడారు. ఒలింపిక్స్ విజేతలకు దేశ ప్రజలంతా జేజేలు పలుకుతున్నారని ప్రధాని మోడీ అన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహా ఏర్పాట్ల పనులపై మంత్రుల సూచనలు



కాగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సచివాలయం ముందు మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫిబ్రవరి 14న రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.

## 100 రోజుల్లోనే అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం



చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. సతీమణి భువనేశ్వరితో కలిసి స్వయంగా పేదవారికి అన్నం వడ్డించారు. అనంతరం సీఎం దంపతులు కూడా అక్కడే భోజనం చేశారు. నిన్న ఈ పథకానికి సీఎం శ్రీకారం చుట్టగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. నెల్లూరు, గుంటూరు, తెనాలి, ఏలూరులో జిల్లాలో అన్న క్యాంటీన్లు పండుగలా ప్రారంభమయ్యాయి. మరోవైపు అన్న క్యాంటీన్‌లకు విరాళాలందించే విషయంలో ప్రజల నుంచి భారీగా స్పందన వస్తోంది. పేదలకు ఐదు రూపాయలకే భోజనం అందించే నిమిత్తం పారిశ్రామికవేత్తలు, సాధారణ ప్రజలు, వృద్ధులు సైతం తరలి వచ్చి విరాళాలిస్తున్నారు. బుధవారం ఒక్క రోజే రూ.2 కోట్లకుపైగా విరాళాలు అందాయి.వివిధ వర్గాల ప్రజలు, సంస్థలు విరాళాలిచ్చేందుకు ఆసక్తి చూపుతుండటంతో అన్న క్యాంటీన్ల నిర్వహణ చూస్తున్న మున్సిపల్‌శాఖ విరాళాలు తీసుకునేందుకు బ్యాంక్ ఖాతా వివరాలను ప్రకటించింది. విరాళాలు పంపించాలనుకునేవారు ఆ ఖాతాకు నేరుగా ఆన్‌లైన్ విధానంలో లేదా చెక్ రాసి పంపవచ్చని తెలిపింది. అన్న క్యాంటీన్స్, అకౌంట్ నెంబరు 37818165097కు గుంటూరు చంద్రమౌళినగర్ ఎస్‌బీఐ బ్రాంచ్‌కు చెందేలా జమచేయవచ్చని పేర్కొంది. ఎస్‌బీఐ ఐఎఫ్ఎస్‌సీ కోడ్ 0020541 నంబరుకు నగదు పంపవచ్చని తెలిపింది. గురువారం గుడివాడలో జరిగిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ఖాతా వివరాలు ప్రకటించారు. ప్రజల భాగస్వామ్యంతో ఒక స్ఫూర్తినింపేలా అన్న క్యాంటీన్ల నిర్వహణ ఉంటుందని సీఎం చెప్పారు.ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడుల కొరకు టాటా చైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తో ఏపీ మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ భేటీ అయ్యారు. అయితే ఈ సందర్భంలో నారా లోకేష్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఆంధ్రప్రదేశ్ మరోసారి పెట్టుబడిదారులకు గమ్యస్థానం మారుతోందని.. రాష్ట్రంలో ఉన్న అవకాశాల గురించి టాటా చైర్మన్ కు వివరించామని మంత్రి లోకేష్ అన్నారు. అలాగే విశాఖలో టీసీఎస్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు గురించి కూడా చర్చించామని తెలిపారు. దీంతో పాటు గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ లో భాగస్వామిగా టాటా అంగీకారం తెలిపినట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. కాగా ఈ రోజు ఉదయమే టాటా చైర్మన్ తో ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, టీజీ భరత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం, పరిశ్రమలను ఏర్పాటు చేయడం గురించి వారితో భేటీ ఐన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే పలు శాఖల్లో కొత్త పాలసీల రూపకల్పనపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టింది.

## కోల్‌కతా వైద్యురాలి కేసు.. సీబీఐకి మమతా అల్టిమేటం



ఈ ఘటనపై తీవ్రస్థాయిలో ప్రతిస్పందనలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా బెంగాల్‌లో నిరసనలు పెల్లుబుకుతున్నాయి.తాజాగా వైద్యురాలి కేసులో నిందితులకు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ సీఎం మమతా బెనర్జీ నేడు(శుక్రవారం) ర్యాలీ నిర్వహించనున్నారు. ఆదివారం లోగా దోషులకు ఉరిశిక్ష విధించాలని ఆమె కేంద్ర దర్యాప్తు సంస్థ సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్(సీబీఐఈ)కి అల్టిమేటం ఇచ్చారు.అయితే పోలీసులు కేసును తప్పుదారి పట్టించారని, అధికార టీఎంసీ సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆందోళనకారులు ఆరోపిస్తున్న నేపథ్యంలో సీఎం మమతా ర్యాలీకి పిలుపునివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కాగా రాష్ట్రంలో పోలీసు, హోంశాఖ పోర్ట్‌ఫోలియోలను మమతానే నిర్వర్తిస్తున్నారు. -అయితే పార్టీ అధినేత, సీఎం దీదీ ఎందుకు ర్యాలీతో వీధుల్లోకి వస్తున్నారనే విషయంపై టీఎంపీ ఎంపీ, అధికార ప్రతినిధి డెరెక్ ఓబ్రెయిన్ క్లారిటీ ఇచ్చారు. కోల్‌కతాలో జరిగిన వైద్యురాలితిపై జరిగిన అత్యాచారం, హత్య కంటే దారుణమైన ఘటనను ఊహించడలేం. దీనిపై ప్రజల ఆగ్రహాన్ని పూర్తిగా అర్థం చేసుకోవచ్చు. ఆమె కుటుంబం కోసం అందరూ ప్రార్థించడండి అని పేర్కొన్నారు.'ఆర్జీ కర్ హాస్పిటల్ ఘటనపై మమతా బెనర్జీ ఎందుకు ర్యాలీకి నాయకత్వం వహిస్తున్నారనేది సరైన ప్రశ్నే.. ఎందుకంటే ఇప్పుడు కేసును విచారిస్తున్న సీబీఐ, తమ దర్యాప్తుపై రోజువారీ అప్‌డేట్‌లు ఇవ్వాలి. అంతకముందు ఈ కేసులో దర్యాప్తును పూర్తి చేయడానికి కోల్‌కతా పోలీసులకు సీఎం ఇచ్చిన గడువు ఆగస్టు 17. అదే సీబీఐకి కూడా వర్తించాలి. ఇప్పటికే ఓ నిందితుడిని కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. సీబీఐ మిగతా వారందరినీ అరెస్టు చేసి కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు పంపినప్పుడే న్యాయం జరుగుతుంది. దోషులను కఠినంగా శిక్షించినప్పుడుఏ బాధితులకు సత్వర న్యాయం జరుగుతుది. ఈ కేసులో ఎవరినీ విడిచిపెట్టకూడదు' అని ఆయన సూచించారు.

# రేపు వైద్య సేవలు బంద్

## -అత్యవసర సేవలకు మినహాయింపు

తనకల్లు (శుభోదయం న్యూస్) : పశ్చిమ బెంగాల్ లోని ఆర్జికర్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్ హత్యకు నిరసనగా ఒక రోజు వైద్య సేవలను నిలిపివేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.. ఈ మేరకు రేపు అనగా ఈనెల 17వ తేదీ ఉదయం 6 గంటల నుండి 18 వ తేదీ ఉదయం 6 గంటల వరకు కదిరి ప్రాంతంలోని అన్ని ప్రైవేటు హాస్పట లలో వైద్య సేవలు నిలిపివేయాలని కదిరి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బ్రాంచ్ నిర్ణయించడమైనది.. అత్యవసర సేవలు కొనసాగింపు కు మినహాయింపు ఇవ్వడం జరిగినది.. కావున ప్రజలందరూ సహకరించవలసిందిగా మరియు సమాజం తలదించుకునే ఇలాంటి ఘటనలకు కారణమైన అందరిని కఠినంగా శిక్షించాలని మరియు భవిష్యత్తులో ఎవరైనా ఇలాంటి ఘటనలు చేయాలని ఆలోచన కూడా రావాలంటే భయపడే విధంగా చట్టాలు రూపొందించాలని కదిరి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మదన్ కుమార్ సెక్రటరీ డాక్టర్ హుస్సేన్ ట్రెజరర్ డాక్టర్ విద్యాసాగర్ లు ఒక ప్రకటనలో తెలియజేశారు.

### అంత్యక్రియలకు సహకరించిన

# యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

### అయినవారు లేకపోవడంతో

### అన్నీ తామై కార్యక్రమం పూర్తిచేసిన ఫౌండేషన్



యాడికి (శుభోదయం న్యూస్) : మండలంలోని చింతలాయపల్లె గ్రామంలో నివసిస్తున్న పూజారి గంగన్న (75) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతి చెందడం జరిగింది.మృతుడికి ఒక కుమార్తె ఉండగా, కుమారులు ఎవరు లేక , బంధువులు ఎవరు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో శుక్రవారం ఉదయం అంత్యక్రియలు చేయాలని యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. ఫౌండేషన్ తరపున సభ్యులు యాడికి నుంచి చింతలాయపల్లె కు వెళ్లి పూజారి గంగన్న అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది. అంత్యక్రియలు పూర్తి చేసిన తర్వాత పూజారి గంగన్న కుమార్తె ,మనవడు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మా ఫౌండేషన్ తరపున అంత్యక్రియల కార్యక్రమమే గాక రక్తదాన కార్యక్రమం చేస్తున్నామని రక్తం అవసరమైన వారు కానీ రక్తదానం చేయాలనుకున్నవారు కానీ మా ఫౌండేషన్ ని ఏ సమయంలోనైనా ఈ క్రింది నంబర్లలో సంప్రదించవచ్చని ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు.9 912099782,8686808333, ఈ అంత్యక్రియల కార్యక్రమంలో బండారు బాలకృష్ణ ,చందగాని ధ్రువ నారాయణ, బడిగింజల వేణు, సాయివరపు నాగరాజు, కావలి సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది.

## అట్టహాసంగా అన్నా కాంటీన్ లను ప్రారంభించిన బోండా ఉమా మహేశ్వరరావు



విజయవాడ (శుభోదయం న్యూస్) : నియోజకవర్గంలోని 4 అన్నా క్యాంటీన్ ల ప్రారంభోత్సవ వేడుకలు 27 వ డివిజన్ గులాబీ తోట వద్ద అన్నా క్యాంటీన్, ధర్నా చౌక్ అలంకార్ థియేటర్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్,అయోధ్య నగర్ అన్న క్యాంటీన్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, ప్రారంబించారు. సింగినగర్ వద్ద గల అన్నా క్యాంటీన్ లు ప్రారంభించుకొని ప్రజలతో కలిసి టిఫిన్ చేయడం జరిగినది. బోండా ఉమామహేశ్వర రావు, విజయవాడ ఎమ్ పి కేశినేని శివనాథ్ ,జిల్లా కలెక్టర్ సృజన, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ర, పాల్గొని పేదలకు 5 రూపాయలకే టిఫిన్ అందజేయడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా పేద వర్గాల ప్రజలకు రోజుకి 15రూపాయల కర్చుతో 5 రూపాయలకే టిఫిన్ ,5 రూపాయలకే మధ్యాహ్న భోజనం,5 రూపాయలకే రాత్రికి భోజనం పోషకాహార భోజనం అందించే తెలుగుదేశం పార్టీ ప్రాయోజిత కార్యక్రమం అని, ఈ క్యాంటీన్‌లు పేద వర్గాలు నివసించేటువంటి ప్రజా రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసి వారికి ఎంతో ఉపయోగపడే విధంగా పేదల కడుపు నింపడం అనేది ఒక్క తెలుగుదేశం పార్టీ కి మాత్రమే సాధ్యం అని. అన్న క్యాంటీన్‌లలో అన్నం, పప్పు,సాంబార్, ఇడ్లి ,పూరి కూర,చట్నీ వంటి ఆరోగ్యకరమైన భోజనం తక్కువ ధరకు అందుబాటులో ఉంటుంది అని తెలుగుదేశం పార్టీ మాత్రమే లక్షలాది మందికి కడుపు నిండా బోజనము అందే కార్యక్రమం చేస్తా ఉంది అని, ఈరోజు వాటిలో భాగమైన అన్నా క్యాంటీన్ ను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో 4 అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బోండా ఉమ తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ,బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునిసిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ కు అభినందనల వెల్లువ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్ ను అతి తక్కువ సమయంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన మునిసిపల్ కమీషనర్ వడాలశెట్టి నిర్మల్ కుమార్ కు పలువురు అభినందనలు తెలిపారుఅతి తక్కువ సమయంలో అన్న క్యాంటీన్ పునః ప్రారంభించుటకు అన్నా క్యాంటీన్ భవనాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన మునిసిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ కు అభినందనలు తెలిపిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాపట్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఆదేశాలను

## తుంగలో తొక్కిన బాపట్ల జిల్లా అధికార యంత్రాంగం..

బాపట్ల (శుభోదయం న్యూస్) : నిన్న జరిగిన 78 వ స్వాతంత్ర దినోత్సవ సకటాల ప్రదర్శనలో ఆరోగ్య శాఖ మరియూ ఇంకొన్ని శాఖల ప్రదర్శనలో ఉప ముఖ్యమంత్రి ఫోటో మచ్చుకైనా కాన రాలేదు. 20 దాకా ఇతర నాయకుల తలకాయలలకు చోటు దొరికింది కానీ ఎన్ డి ఏ భాగస్వామి మరియూ రాష్ట్ర రాజకీయాన్నే మలుపు తిప్పి టీడీపీ బీజేపీ పొత్తుని ఖరారు చేసిన నేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి చిత్రం లేకపోవటం ఒక విచిత్రమే... ప్రతి కార్యాలయంలో మరియు ప్రతి కార్యక్రమంలో తన ఫోటో తో పాటు ఉపముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని స్వయానా ముఖ్యమంత్రి గారే ఆదేశిస్తే.... పాటించకపోవటానికి కారణం... కలెక్టర్, జేసీ & డి ఆర్ ఓ విచారణ జరిపించి...ఫ్లెక్స్ తయారు చేయించిన వారికి తెలియ చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలి.... అని ఎన్ డి ఏ అభిమానులు కోరుకుంటున్నారు...

# అన్నా క్యాంటీన్ ప్రారంభం



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) : బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డు లో అన్న క్యాంటీన్ ని ప్రారంభించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి బాపట్ల ఎం.పి.తెన్నేటి కృష్ణ ప్రసాద్ బాపట్ల



శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణతెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,తెలుగుదేశం జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి



కావలి, (శుభోదయం న్యూస్) : పేదవాడికి పట్టెడన్నం పెట్టే బృహత్తర కార్యక్రమానికి ఎన్ డి ఏ ప్రభుత్వం నాంది పలికింది.నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో అన్న క్యాంటీన్ ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ప్రారంభించారు. ముందుగా నూతన శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమాల అనంతరం క్యాంటీన్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతోపాటు కావలి ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్,టిడిపి,బిజెపి, జనసేన,నాయకులు కలిసి పేదలకు స్వయంగా పదార్థాలు వడ్డించడమే కాక తాము కూడా రుచి చూశారు. ప్రారంభోత్సవం



రోజున మూడుపూటలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ..ఈరోజు నా జన్మ ధన్యమైంది నిరుపేదలతో కలిసి అల్పాహారం స్వీకరించే భాగ్యం నా కలిగింది.మా అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచనలతో పుట్టిన అన్న క్యాంటీన్ ను నాటి వైసిపి ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపేసి నిరుపేదల కడుపు కొట్టారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలల కాలంలోనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ నిరుపేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టే బృహత్తర కార్యక్రమన్ని ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నారు.ఇస్కాన్ ఆధ్వర్యంలో జరిగే ఈ మహా యజ్ఞానికి అభయం స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష రూపాయలు విరాళం ప్రకటించడని స్వాగతిస్తున్నామన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన



టిడిపి నాయకులు మాచర్ల షరీఫ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని షరీఫ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన పువ్వాడి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, తడికమల్ల సుబ్బారావు, మాచర్ల రెహమాన్, ఆర్ఆర్ రఫీ, బిల్డర్ పువ్వాడ వెంకటేశ్వర్లు, కావేరి రసూల్, షేక్ చిన్న హాజరత్, గుత్తి మహేష్, అస్లీమ్, వినోద్, సయ్యద్ దౌలత్, సాంబయ్య, శేషం మోషే, సరాబు చంద్ర తదితరులు.

### నూతన గృహప్రవేశ కార్యక్రమంలో

## పాల్గొన్న మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన టిడిపి నాయకులు మాచర్ల షరీఫ్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని షరీఫ్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు. ఈ కార్యక్రమంలో పత్తు మస్తాన్, సరాబు చంద్ర, పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఎక్కడ చూసిన చెత్త కుప్పలే



తనకల్లు( (శుభోదయం న్యూస్) : ప్రభుత్వ బాలికల పాఠశాల సమీపంలో పేరుకపోయినా చెత్త. సగం రోడ్డు మీదకు వచ్చింది. ప్రధాన కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి వారం రోజులు అవుతున్నా ఆ పూడికను తొలగించకుండా ఉన్నారు .తొలగించిన పూడిక వర్షం వచ్చిన సమయంలో మళ్ళీ ఆ మట్టి ( పూడిక ) కాలువల్లోకి చేరుతోంది.అదే రాజకీయ నాయకులు వస్తే అప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లుతారు నాయకుల ప్రసన్నం కోసం అదే ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు మాత్రం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దయచేసి అధికారులు తక్షణమే స్పందించి కాలువల్లో పేరుకుపోయిన పూడికను సకాలంలో తొలగించి రోగాలు,వ్యాధులు ప్రభలకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## స్మార్ట్ సిటీ దిశగా ప్రణాళికలు విజయవాడ అభివృద్దే లక్ష్యం సుజనా చౌదరి




విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) నగర ప్రజల అభివృద్ధి ,సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు. గతంలో కేంద్ర మంత్రిగా, రాజ్యసభ, సభ్యునిగా పనిచేసిన సుజనా పశ్చిమ శాసనసభ్యునిగా గెలుపొందిన నాటి నుంచి పాలనపై పట్టు బిగించి శాఖల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ వరుస రివ్యూ లతో బిజీబిజీగా గడుపుతున్నారు. అధికారులు, ఉద్యోగులకు, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపైన దృష్టి సారించారు. నగర అభివృద్ధి కోసం లోతుగా అధ్యయనం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. విజయవాడ అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలను చేపట్టాలనే దిశగా అధికారులతో చర్చలు జరుపుతున్నారు.శుక్రవారం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లో నియోజకవర్గ అభివృద్ధి పై సుజనా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి వి ఎమ్ సి మున్సిపల్ కమిషనర్ జ్ఞాన చంద్ర, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, తొ పాటు ఇంజనీర్లు ,ఇతర అధికారులు, హాజరయ్యారు. అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రతి శాఖకు సంబంధించిన కార్యక్రమాల పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తీసుకున్నారు. నగరాభివృద్ధి కోసం విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎలాంటి కార్యక్రమాలను చేపడుతుందనే దానిపై చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనుల స్థితిగతులపై వి ఎమ్ సి ప్రజారోగ్య, హార్టికల్చర్, టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విఎంసి కమిషనర్ జ్ఞాన చంద్ర వివిధ ప్రాజెక్టుల స్థితిగతులను సుజనా కు వివరించారు. మౌలిక సదుపాయాల కల్పన, రోడ్లు, విద్య, వైద్యం, ప్రసూతి ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడం, గత ప్రభుత్వ పాలనలో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ , అభివృద్ధి పనులపై నివేదిక రూపొందించాలని సుజనా అధికారులను ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి విజయవాడ ను స్మార్ట్ సిటీగా తయారు చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సుజనా తెలిపారు.

## నూతన ఎస్సై నిరంజన్ రెడ్డిని కలిసిన జనసేన పార్టీ పెద్దకడబూర్ మండల నాయకులు



పెద్దకడబూరు (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతన సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి. నిరంజన్ రెడ్డిని శుక్రవారం మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన మండల నాయకులు జిలకర గణేష్ మాట్లాడుతూ, ఎస్ఐ నిరంజన్ రెడ్డితో మండలంలోని శాంతిభద్రతల విషయంపై, జనసేన తరపున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్న అందిస్తామని తెలిపాము. మండలంలోని శాంతి భద్రతలుపై, అసాంఘిక కార్యలాపాలపై, పలు అంశాలపై చర్చించిన అనంతరం, త్వరలో మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి శాంతిభద్రతలపై, అసాంఘిక కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అసాంఘిక కార్యక్రమలకు చెక్ పెట్టే విధంగా కృషి చేయాలని జనసేన పార్టీ ద్వారా కోరాము. ఈ విషయం పై ఎస్సై నిరంజన్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించడంలో మీరు కూడా భాగస్వాములు కావాలని, జనసేన పార్టీ తరపున మీరు కూడా మాకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజు, సుభాన్, అనుమేశ్, చిన్నకడబూరు నాయకులు, మహాదేవ, నరసన్న, దొడ్డిమేకల నాయకులు విరూపాక్షి పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పత్రం అందుకున్న గుణదల ఏ ఎస్ ఐ



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : గుణదల పిఎస్ నందు పనిచేయుచున్న ఏ ఎస్ ఐ -4222 ఆరేపల్లి మోహన్ రావు , ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గురువారం అనగా 15 -8 -2024వ తేదీన పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు కలెక్టర్, ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ చేతుల మీదగా ప్రశంసా పత్రం తీసుకోవడం అయినది.

## భా.జ.పా రాష్ట్ర నాయకులు షేక్ బాబ్జాన్ ని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన దళిత మిత్ర సంఘం....



నంబులపూలకుంట (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని బిజెపి రాష్ట్ర మైనరిటీ మోర్చ స్టేట్ ఎక్సేటివ్ మెంబర్ షేక్ బాబ్జాన్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, దుష్ శాలువాతో సన్మానించిన ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం అన్నమయ జిల్లా సంఘం సభ్యులు కోలా లేపాక్షి, నాగభూషన్, శంకరయ్య అమరేశ్వరి, బుజ్జమ్మ తదితరులు.అనంతరం వారు 7వ దళిత మిత్ర సంఘం ఆవిర్భావ సభకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆహ్వానించమన్నారు. దళిత మిత్ర సంఘం సభ ఖర్చులకు నిమిత్తం తన వంతుగా 10వేల రూపాయలను అందించడం జరిగిందన్నారు . కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కె. వి రమణ మరియు మైనారిటీ మోర్చా మండల అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నా కాంటీన్ పునః ప్రారంభం...

### హర్షం వ్యక్తం చేస్తున్న నిరుపేద ప్రజలు...



బాపట్ల (శుభోదయం న్యూస్) : విశ్వ విఖ్యాత మన ప్రియతమ మాజీ ముఖ్యమంత్రి వర్యులు... నిజమైన కీర్తి శేషులు డాక్టర్ నందమూరి తారక రామారావు గారి జ్ఞాపకార్థం నడుస్తున్న ఈ అన్నా కాంటీన్ ఒక అద్భుతమైన అవకాశం గా భావిస్తూ ఎన్నో కుటుంబాల ఆకలి తీరుస్తూ... రాష్ట్రభివృద్ధికి తోడుగా... కడుపు నిండుగా... సమాజానికి మెండుగా... ఎన్నో అసాంఘిక చర్యలకు చరమ గీతం..... పాడినట్లే....నేరం నాది కాదు ఆకలిది... అను నాణుడి కి స్వస్తి పలుకుతూ... అన్నగారి... ఆత్మకు ఆనందం కలిగే అద్భుత ఆహార శాల... జై ఎన్టీఆర్..జై హింద్: కలెక్టర్ గారి ప్రక్కన తెల్ల టోపీ... నేనే అన్నా...

## వరాలిచ్చే లక్ష్మి.. వరలక్ష్మీ నమోస్తుతే



రెంటచింతల (శుభోదయం న్యూస్): శ్రావణ రెండో శుక్రవారం పురస్కరించుకొని మండల వ్యాప్తంగా వివిధ అమ్మవారి ఆలయాలు, గృహాల్లో వరలక్ష్మి వ్రత పూజలు విరివిగా జరగడంతో ఆధ్యాత్మిక ఆనందాలు వెల్లివిరిసి శ్రావణం శోభితమైంది. అష్టలక్ష్మిల్లో వరలక్ష్మికి ఉన్న ప్రత్యేకత దృష్ట్యా అన్ని లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతమాచరిస్తే విశేష ఫలితాలు ఉంటాయని పురాణ పండితులు పేర్కొంటారు. సర్వ మంగళ సంప్రాప్తి కోసం, దీర్ఘ సుమంగళిగా వర్ధిల్లాలని కోరుకుంటూ మహిళలు వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మి దేవిని కొలుస్తారు. భక్తులకు వరాల రూపంలో భాగ్యం,సౌభాగ్యం అనుగ్రహించే వరలక్ష్మీదేవి పూజల్లో భాగంగా గృహాల్లో అమ్మవారి ప్రతిమలను పసుపు అలంకరణలతో సుందరంగా తీర్చిదిద్దిన అనంతరం గణపతి పూజలు,అర్చనలు చేసి ఆరాధించారు. తెల్లవారుజామునే అభ్యంగన స్నానాలు చేసి గడపలకు పసుపు రాసి, కుంకుమ బొట్లు పెట్టి, గుమ్మాలకు మామిడి తోరణాలు కట్టిన భక్తులు పూజా మందిరంలో కలశం పెట్టి వరలక్ష్మి కథను పారాయణం చేస్తూ అమ్మవారి ప్రతిమకు పూజలు జరిపారు. పిండి వంటలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు.సాయంత్రం ముత్తైదువులను పిలిచి శనగలు, పండ్లతో కూడిన తాంబూలాలు వాయనాలుగా ఇచ్చారు.వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అర్చకులు శ్రీష్టి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో వ్రత కల్ప ఫలం పొందిన పుణ్యవతి చారుమతి పురాణ గాథను భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

### అంగళ్ల పరమేశ్వరి దేవస్థానాన్ని

## సందర్శించిన దామచర్ల సత్య!



టంగుటూరు, (శుభోదయం న్యూస్) : తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య వారి కుటుంబ సభ్యులు మరియు టంగుటూరు ప్రముఖ పారిశ్రామికవేత్త బెల్లం కోటయ్య వారి కుటుంబ సభ్యులు అమ్మవారి పూజలకు చివరి రోజు అయిన శుక్రవారం శ్రావణమాస పూజా కార్యక్రమాల్లో భాగంగా స్థానిక పరమేశ్వరి దేవి అమ్మవారిని సందర్శించి ప్రత్యేక పూజలు గమనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు తుళ్లూరి గౌతమ్ చంద్ చారి మరియు ఆకుమల మోహనా చారి ఆధ్వర్యంలో వారిచే ప్రత్యేక పూజలు గావించారు.

## లక్ష కుంకుమార్చనలో పాల్గొన్న

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి..

### ఘనస్వాగతం పలికినశ్రీపత్రి వీరబ్రహ్మయ్యస్వామి..



కావలి, (శుభోదయంన్యూస్): శ్రావణశుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా కావలిమండలం రాజువారిచింతలపాలెంలో వైభవంగా నిర్వహిస్తున్న లక్ష కుంకుమార్చనపూజా కార్యక్రమంలో కావలిఎమ్మెల్యే కావ్యకృష్ణారెడ్డి పాల్గొన్నారు. భక్తులుపెద్దఎత్తున తరలివచ్చిన ఈ కార్యక్రమానికివచ్చినఎమ్మెల్యేకి శ్రీపత్రి వీరబ్రహ్మయ్యస్వామి స్వాగతంపలికారు. శ్రావణమాసంలో విశిష్టంగా జరుపుకునేపండుగ వరలక్ష్మీవ్రతం అని, గతకొన్నిసంవత్సరాలుగా కావలిమండలం రాజువారి చింతలపాలెంలో శ్రీ శ్రీ శ్రీ విజయదుర్గ ఆస్థానపీఠం నందు లక్షకుంకుమార్చనపూజలు నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా శుక్రవారంకూడా లక్ష కుంకుమార్చనపూజలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పూజకార్యక్రమానికి కావలి పట్టణం, చుట్టుపక్కలప్రాంతమహిళా భక్తులు పెద్దఎత్తునతరలిరావడం సంతోషంగా ఉందని తెలిపారు.భక్తులకుఅమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు అందజేశారు.వీటినిధరించడంవలన స్త్రీమూర్తులు దీర్ఘసుమంగళీగా ఉంటారని,పురుషులంతా ఆయురారోగ్యాలతో ఉంటారని లోకకళ్యాణం కొరకై ఈకార్యక్రమం చేయటంజరిగిందన్నారు. పూజలో పాల్గొనేభక్తులకు పూజాసామాగ్రి కూడా ఆలయనిర్వాహకులే ఉచితంగాఅందజేసారు.అనంతరం భక్తులందరికీఅన్నదానం ఏర్పాటు చేశారు.పైపూజాకార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలోపాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన సదస్సు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బోండా ఉమా




విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ :30వ డివిజన్ రామ కృష్ణాపురం ఆర్ ఎమ్ పి గ్రామీణ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద నుండి క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ఆర్ ఎమ్ పి డాక్టర్స్ ర్యాలీ చెప్పారు. ఈ ర్యాలీలో బోండా ఉమామహేశ్వరరావు, పాల్గొని జెండా చూపి మొదలు పెట్టడం జరిగినది. బోండా ఉమ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది మనిషి శరీరంలోని కణాలు అదుపు లేకుండా పెరిగి, శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించే ఒక వ్యాధి అని,క్యాన్సర్ వ్యాధి చాలా రకాలుగా ఉంటుంది మరియు శరీరంలోని ఏ భాగంలోనైనా సంభవించవచ్చు అని. కొన్ని రకాల క్యాన్సర్‌లు జన్యుపరమైన కారణాల వల్ల వస్తాయి. అంటే, మన తల్లిదండ్రుల నుండి మనకు వారసత్వంగా వచ్చే జన్యువులలోని మార్పుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. పర్యావరణ కారకాలు కొన్ని రకాల క్యాన్సర్‌లు పొగాకు, మద్యం, కొన్ని రకాల రసాయనాలు, వికిరణాలు వంటి పర్యావరణ కారకాల వల్ల వస్తాయి అని,క్యాన్సర్‌ను పూర్తిగా నివారించడం అసాధ్యమే అయినప్పటికీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించవచ్చు కానీ ప్రజలకు క్యాన్సర్ మీద అవగాహన లేకపోవడం వాళ్ళ చాలా ఇబ్బంది ని ప్రజలు ఎదుర్కొంటున్నారు అని. తెలుగుదేశం పార్టీ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు ఉచితంగా క్యాన్సర్ ట్రీట్మెంట్ చేస్తూ సేవలు అందిస్తా ఉంది అని,ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రజలు ఆరోగ్యం బాగోక పోయిన ప్రజలు వైద్యం చేపించుకోవడానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎన్టీఆర్ హెల్త్ ద్వారా ఉచితంగా వైద్యం చేపించుకోవచ్చు అని,ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని బోండా ఉమ, తెలియజేసారు. కార్యక్రమంలో ఆర్ ఎమ్ పి డాక్టర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు, రాష్ట్ర కోశాధికారి నాగేంద్రరావు, విజయవాడ అర్బన్ అధ్యక్షులు విద్యాసాగర్, అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి బర్కతుల్లా,తెలుగుదేశం పార్టీ డివిజన్ ఇంచార్జ్ గొట్టుముక్కల శేషంరాజు,గరిమెళ్ళ నాగమణి,సరదా,లక్ష్మీ,కుమారి,శేషు తదితరులు పాల్గొన్నారు.

### తనపై మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా

### ఖండించిన తూర్పు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ దేవినేని అవినాష్



విజయవాడ (శుభోదయం న్యూస్ )ఈస్ట్ రిపోర్టర్ : పని పాట లేని మీడియా ఛానల్స్ టిడిపి సోషల్ మీడియా వాళ్లు తనపై దుష్ప్రచారం చేస్తున్నారు పారిపోవాల్సిన అవసరం గానీ, కర్మ గాని నాకు పట్టలేదు, దేవినేని బ్లడ్ లోనే ధైర్యం ఉంది రెండు నెలలుగా తూర్పు నియోజకవర్గ ప్రజలకు ప్రజలకు, వైసిపి కార్యకర్తలకు నా కార్యాలయంలో అందుబాటులోనే ఉంటున్నా, నేను తప్పు చేశానని కోర్టు తీర్పు ఇస్తే దానిని స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను, తప్పుడు కేసులకు భయపడి పారిపోయే ప్రసక్తే లేదు. తన తండ్రి నెహ్రూ, ధైర్యంగా ఎలా ఉండాలో నాకు నేర్పించారు టిడిపి నేతలు కార్యకర్తలు లాగా పారిపోయే మనస్తత్వం నాది కాదు వైఎస్సీపీ అధినేత జగన్ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లావైసిపి కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉండి పనిచేస్తా పని పాట లేని టిడిపి సోషల్ మీడియా చేసే ప్రచారాలు రాష్ట్ర ప్రజలేవరు నమ్మవద్దు.

### రమణ మహర్షి ఆశ్రమ విద్యార్థులకు

## నోటు పుస్తకాలు,స్వీట్స్ పంపిణీ



యాడికి ఆగస్టు 16 (శుభోదయం న్యూస్) మండలంలోని పెద్ద పేట గ్రామానికి చెందిన తోరెడ్డి చిన్న రామిరెడ్డి జ్ఞాపకార్థం హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్న ఆయన మనవడు రాజారెడ్డి ఆశ్రమ విద్యార్థులందరికీ 620 నోటు పుస్తకాలు తన తోటి మిత్రుల ద్వారా పంపిణీ చేశారు.తదుపరి యాడికి పట్టణానికి చెందిన శ్రీరామ హార్డ్ వేర్ మక్కల చిన్న ఆంజనేయులు విద్యార్థులందరికీ బిస్కెట్స్ మరియు బ్రెడ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో 2001-2002 పదవ తరగతి మిత్ర బృందం గుండా నారాయణ స్వామి,విశ్వం,చిన్న ఆంజనేయులు,గంగి రెడ్డి,పరమేశ్వర రెడ్డి,చంద్ర శేఖర్ మల్లికార్జున,వెంకట రమణ, చాంద్ భాషా, లాయర్,మహేష్, జగదీష్,హేమంత్ పాల్గొన్నారు..

### సర్దార్ గౌత లచ్చన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 16 : బాపట్ల పట్టణం సర్దార్ గౌత లచ్చన్న జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే గారికి ఘన సన్మానం:ఈరోజు స్థానిక చీల్ రోడ్ సెంటర్ రామాలయం దగ్గర ఉన్న బాపట్ల గౌడ సంఘ పెద్దల ఆధ్వర్యంలో సర్దార్ గౌత లచ్చన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వేగేసిన నరేంద్ర వర్మ గారిని శ్రావణ శుక్రవారం రోజున లక్ష్మీదేవి అమ్మవారు ఫోటో బహుకరించి ఘనంగా సన్మానించిన బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉప్పాల మురళి గౌడ్,మాజీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ తాతా జయ ప్రకాష్ నారాయణ మాజీ గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ కర్పూరపు రామారావు గౌడ సంఘ పట్టణ అధ్యక్షులు పరిస రమేష్ మాజీ కౌన్సిలర్ ప్రముఖ న్యాయవాది భోగి రెడ్డి రమేష్ మాజీ పంచాయతీ ప్రెసిడెంట్ మునేశ్వరరావు, గౌడ జేఏసీ నాయకులు పరిస వెంకట్ బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ బిసి రాష్ట్ర నాయకులు చేజర్ల సతీష్ తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు గౌడ సంఘీయులు బీసీ నాయకులు కుల మతాలకు అతీతంగా భారీగా పాల్గొని సర్దార్ గౌత లచ్చన్న గారికి ఘన నివాళులర్పించారు జోహార్ సర్దార్ గౌత లచ్చన్న జోహార్

### గీతకార్మికుల హక్కుల కోసం ఎనలేని పోరాటం చేసిన కీ"శే"సర్ధార్ గౌతు లచ్చన్న తిరువీధుల శంకర్ ప్రసాద్



బాపట్ల, ( శుభోదయం న్యూస్) : ఆగస్టు 16: కీర్తి శేషులు సర్ధార్ గావుతూ లచ్చన్న గారి జయంతి సందర్భంగా ఆయనకు పూల మాలతో నీవాళ్ళు అరిపిచ్చిన తీరువీధుల శంకర ప్రసాద్ అడ్వకేట్ &నోటరీ ప్రముఖ స్వతంత్ర సమరయోధులు బలహీన వర్గాల కోసం నిరంతరం పాటుపడి విలువలతో కూడిన రాజకీయాలు చేసి గీతకార్మికుల హక్కుల కోసం ఎనలేని పోరాటం చేసిన కీ"శే"సర్ధార్ గౌతు లచ్చన్న గారి 115వ జయంతి సందర్భంగా ఆయన సేవలను మరోసారి స్మరించు కుంటూ సమాజంలో ప్రతి రాజకీయ నాయకుడు ఆయన అడుగు జాడలలో నడిచి ప్రజాసేవలో సేవ చెయాలని కోరుతున్నాము ఈ కార్యక్రమం లోబీజేపీ మాజీ మైనారిటీ జిల్లా ప్రెసిడెంట్ స్. కే, కరీముల్లా బడుగు బలహీన వర్గాల ప్రెసిడెంట్ ఉప్పాల మురళి రేగుల గడ్డ సుబ్రహ్మణ్యం శ్రీను కొండా శ్రీను హాస్టల్ శ్రీను తదితరులు పాలుగోని ఆయనకు నివాళ్లు అరిపించుకోవడం జరిగినది.

## గోమాతకు సీమంత మహొూత్సవ వేడుక నిర్వహించిన మహిళలు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : పవిత్ర శ్రావణమాసం లో వరలక్ష్మి వ్రతం సందర్భంగా పామూరు మండలంలోని మన్నేరు వద్ద ఉన్న డాక్టర్ ముక్కు కవిత గోశాల లో సాయి లక్ష్మి అనే గోవుకు సీమంత మహొత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ముక్కు కవిత గోశాల చైర్మన్ మెడబలిమి వెంకటరావు దంపతులు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

## పేద వాడి ఆకలి తీర్చడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే సాధ్యం



### నవతరం పార్టీ అధ్యక్షులు షేక్ కరీం

బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) ఆగస్టు 16 : బాపట్ల జిల్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లను ప్రారంభించినందుకు కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు.అయిదు ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ మోహన్ రెడ్డి ఒక్కసారి కూడా పేద వాడి ఆకలి గురించి ఆలోచించలేదన్నారు అయిదు ఏళ్ల తర్వాత తిరిగి అన్న క్యాంటిన్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఉత్తమ ప్రతిభకు ప్రశంసా పత్రం అందుకున్న రామాంజనేయులు



విజయవాడ (శుభోదయం న్యూస్ )సెంట్రల్ రిపోర్టర్ : రవాణశాఖ కానిస్టేబుల్ గా పనిచేయుచున్న - మురాల. రామాంజనేయులు , ఉద్యోగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను గురువారం అనగా 15 -8 -2024వ తేదీన బందర్ రోడ్డు లోని డిటిసి కార్యాలయంలో డిటిసి చేతుల మీదగా ప్రశంసా పత్రం అందుకున్నారు.దేశం కోసం ఎందరో మహానుభావులు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చేసిన పోరాటాల ఫలితంగా సాధించిన స్వాతంత్ర్యాన్ని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నామని గుర్తుచేశారు. స్వాతంత్ర ఫలాలను ఎలాగైతే మనం అనుభవిస్తున్నామో అలానే దేశంపట్ల కూడా బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు ఉండాలన్నారు. ఉద్యోగులుగా ప్రజలకు సేవలు చేసే అవకాశం మనకు దక్కడం ఎంతో అదృష్టమన్నారు. శాఖాపరంగా ప్రజలు కోరుకునే సేవలను సత్వరమే పరిష్కారించే విధంగా జిల్లాలోని అధికారులు ఉద్యోగుల పని చేయాలన్నారు. ప్రజలకు ఎప్పుడైతే పారదర్శకత తో సేవలను అందిస్తామో అది దేశానికి సేవ చేసినట్లేనని డీటీసీ పురేంద్ర అన్నారు.ఈ కార్యక్రమంలో మోటారు వాహన తనిఖీ అధికారులు ఆర్ ప్రవీణ్, వెంకటేశ్వరరావు, శివరామ గౌడ్, ఏపీ రవాణాశాఖ ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు యం. రాజుబాబు, కార్యాలయ పరిపాలనాధికారులు సిహెచ్ శ్రీనివాసరావు, అబ్దుల్ సత్తార్, కెవివి నాగ మురళి, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె భద్రాచలం, అధికారులు ఉద్యోగులు, ట్రాన్స్ పోర్ట్ కానిస్టేబుల్స్, హోం గార్డ్స్ తదితరులు పాల్గొన్నారు.

### యారవను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి శ్రేణులు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : టిడిపి యువ నాయకులు, ట్రబుల్ షూటర్, కాబోయే కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు. యారవకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో కొంజేటి సుభాషిని, తడికమల్ల సుబ్బారావు, నాగేంద్ర చారి, జగదాభి రవణమ్మ, అనిత తదితరులు ఉన్నారు

### నేటి నుండి ప్రారంభం కానున్న శ్రీ నాగేశ్వర స్వామి దేవస్థానములో ప్రత్యేక పూజలు!

టంగుటూరు (శుభోదయం న్యూస్) : టంగుటూరు లోని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ నాగేశ్వర స్వామి దేవాలయంలో నేటి నుండి మూడు రోజులు పాటు(17,18,19 ) తేదీలలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు పోగుల భవాని శర్మ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవాలయం నందు దక్షిణామూర్తి కాలభైరవ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చివరి రోజైన 19వ తేదీ సోమవారం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కనుక భక్తులంతా ఈ ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొనవలసిందిగా భవాని శర్మ కోరారు.

## నిత్య పూజయ్య స్వామి తలనీరాల వేలంపాట 2. 82000 వేలు తాత్కాలిక షాపులు వేలం పాట ఒక్క లక్ష 28 వేల రూపాయలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని రంగనాయక స్వామి ఆలయంలో శుక్రవారం ఎండోమెంట్ కార్యనిర్వాహణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో వంటి తాటిపల్లి గ్రామ పంచాయతీలో వెలసిన నిత్య పూజయ స్వామి తలని పాట హెచ్ పాటదారుడు గుంటూరు జిల్లా ఫిరంగిపురం గ్రామానికి చెందిన మనోహర్ 2,82,000 కు హెచ్ పాటగా దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ ఈవో మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వీరంపాట శివరాత్రి 2025 మూడు రోజులు కార్తీక మాసం 2024 మినహాయించి విడిదిరాలలో ప్రతి సోమవారం వెళ్లే భక్తులకు తలనీలాలు వేలం గత ఏడాది రెండు లక్షల 75 వేలకు హెచ్ పాతశాలలో దక్కించుకున్నారు గత ఏడాది కంటే 7వేల రూపాయలు ఎక్కువగా పాడారని ఆలయ ఈవో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పాటూరు కొండారెడ్డి రాజంపేట ఇన్స్పెక్టర్ శివయ్య ఆలయ సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్నాటి వీర్లంకాలమ్మ తల్లి బోనాల ఉత్సవాలు

### దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టిన ఎమ్మెల్యే జూలకంటి



కారంపూడి మండలం, (శుభోదయం న్యూస్) : పల్నాటి రణక్షేత్రం కారంపూడిలో కొలువై ఉన్న పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి కి బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పల్నాటి వీర్ల అంకాలమ్మ తల్లి



దేవాలయంలో ముందుగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పట్టణంలో జిడుగు బాలకృష్ణ, కర్ణ సైదారావు ఏర్పాటు చేసిన కుంకుమ బండ్లును ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేసి బోనాలు సమర్పించారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పెద్దలు, మహిళలు, కూటమి నేతలు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(శుభోదయం న్యూస్ ): రాబోయే వానాకాలం నాటికి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పూర్తిచేసే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని, శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు, 150 మీటర్ల అప్రోచ్, పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు, 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని, వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, పెద్దపల్లి తహసిల్దార్ , ఈఈ ఆర్ %ఒ%బీ భావ్ సింగ్, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన....

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



పాపన్నపేట, (శుభోదయం న్యూస్ ):పాపన్నపేట మండల వ్యాప్తంగా మంజూరైన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 45 చెక్కులను మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయా గ్రామాల లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు.అనంతరం కార్యాకర్తలతో కలిసి సుభాష్ చంద్రబోస్ విగ్రహం ప్రధాన కూడలి వద్ద కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు.పాపన్నపేటలో రూ. 86 లక్షలు రూర్బన్ నిధులతో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయాన్ని ప్రారంభించారు.ప్రాంగణంలో మొక్కను నాటారు.ఎన్కేపల్లి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి,పార్టీలో చేరిన 15 మందికి హస్తం కండువా కప్పి ఆహ్వానించారు.ఈసందర్బంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..బస్సులో పేద మహిళలు ఉచిత ప్రయాణం చేయడం పట్ల కేటిఆర్ దురుసుగా మాట్లాడటాన్ని ఖండించారు.తక్షణమే కేటీఆర్ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఇందులో భాగంగా డిప్యూటీ ఇంజనీర్ టి.పాండురంగా రెడ్డి,సహాయ ఇంజనీర్ ఎస్.గోపాల్,మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు,తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,నాయకులు ప్రశాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ గౌస్,నిటలాక్షప్ప,నరేందర్ గౌడ్,ఖలీమ్,లక్ష్మణ్,విట్టల్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



రేగొండ మండలం, (శుభోదయం న్యూస్ ) మండలం నాగుర్లపల్లే గ్రామాల్లో కొత్త అజయ్ రెడ్డి గారు 04/08/2024 ఆదివారం రోజున ఆర్థిక ఇబ్బందులు వల్ల పెట్రోల్ పోసుకొని మహారాష్ట్ర లో చనిపోయాడు వారి యొక్క పదవ తరగతి బ్యాచ్ 2010-2011 వాళ్ళు ఒక క్వింటల్ రైస్ 5000 ఆర్థిక సాయం చేయడం జరిగింది ఇందులో గుండ సురేష్ , నయీం పాషా, రాజు, విజేందర్, భానుప్రసాద్, వెంకటేష్, నాగరాజు, రాజుకుమర్,మల్లేష్ పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని కలిసిన ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు




రేగొండ మండలం, (శుభోదయం న్యూస్ ):రేగొండ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు చిలువేరు. సంపత్ మాదిగ మరియు రాష్ట్ర కార్యదర్శి మైస. రమేష్ మాదిగ గారి ఆధ్వర్యంలో రేగొండ పోలిస్ స్టేషన్ లో నూతనంగా విచ్చేసినటువంటి ఎస్ ఐ సందిప్ కుమార్ ని మరియు చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల నాయకులు సామర్ల శ్రీనివాస్ బొట్ల రమేష్ మరియు గొరికొత్తపల్లి మండల కన్వీనర్ బట్టు శ్రీనివాస్ మాదిగ మండల నాయకుల జుపాక బాబురావు అల్లురి సురేష్ దైనంపెల్లి వెంకన్న చిలువేరు స్వామి కొండమల్ల విష్ణు మోరే బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి స్టేట్ కోఆర్డినేటర్ గా తాళ్లపల్లి దామోదర్ గౌడ్

### నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే..



రేగొండ మండలం, (శుభోదయం న్యూస్ ): తెలంగాణ రాష్ట్ర ఓ బిసి స్టేట్ కోఆర్డినేటర్ గా తాళ్ళపల్లి దామోదర్ గౌడ్ నియమితులయ్యారు.శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా దామోదర్ గౌడ్ మాట్లాడుతూ నన్ను గుర్తించి ఈ పదవికి నియామకం చేసినందుకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు, అలాగే జిల్లా నాయకులకు ఎంతో రుణపడి ఉంటానని, ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ నిత్యం పార్టీ కృషికి ,ఎమ్మెల్యే సహకారంతో ప్రజల అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి



పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):పాపన్నపేట మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని,తమని పర్మినెంట్ చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని మండల అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకి వినతి పత్రం అందజేశారు.

## ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం



రామగుండం, (శుభోదయం న్యూస్ ): తెలంగాణ జన సమితి అధ్యక్షులు. శ్రీ గౌరవ పెద్దలు ప్రొఫెసర్ కోదండరాం సార్ ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేస్తున్న సందర్భంగా తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక తెలంగాణ ఉద్యమ శిఖరానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి నష్టం జరుగుతున్నటువంటి విషయాన్ని గుర్తించి ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు విషయంలో తెలంగాణలో ఉన్న నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణలో ఉన్న సంపాద తెలంగాణ ప్రజలకే దక్కాలని ఆకాంక్షతో తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాలను చైతన్యవంతం చేస్తూ తెలంగాణ రాష్ట్రం సిదించడంలో ప్రధాన భూమిక పోయించిన ప్రొఫెసర్ కోదండరాం సార్ ను గుర్తించి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో సింగరేణిలో కార్మిక వర్గ ప్రయోజనాల కోసం అహర్నిశల్ కృషి చేస్తారని తెలంగాణ ప్రజల మనోభావాలను గుర్తించి ఉద్యమిస్తారని ఆశిస్తూ తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘానికి వెన్నంటుండి ముందుకు నడిపిస్తారని భావిస్తూ ఇలాంటి బాధ్యతలు మునుముందు మరెన్నో స్వీకరించాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆకాంక్షిస్తున్నాము తెలంగాణ సింగరేణిఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి కుమారస్వామి మీర్జా ఫయాజ్ బేగ్ వెంగళ కనకయ్య ఇందారం రాయపోషం పోగుల శేఖర్. ఔరగొండ బీరయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## బంగ్లాదేశ్ లో హిందువుల హత్యలకు నిరసనగా హిందూ ఐక్యవేదిక తలపెట్టిన బంద్ ని విజయవంతం చేయండి



రామగుండం,(శుభోదయం న్యూస్ ): ప్రపంచ దేశాలలో సంఘటన ఏదైనా హిందూ మైనారిటీ ల హత్యలు సాధారణం అయిపోయాయి. ఒకప్పుడు భారత్ లో గుళ్ళు పగలగొట్టి, తగలబెట్టి హిందువులను ఊచకోత కోసినట్టే ఇప్పుడు బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుంది. అసలు అక్కడ గొడవలకు కారణాలకు హిందువులకు సంబంధం లేకపోయినా అవకాశం వచ్చినప్పుడల్లా హిందువుల మీద దాడులు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాలలో ఉన్న హిందువులు నిరసనలు చేస్తున్న సందర్భంగా రామగుండం నియోజకవర్గం లో 17వ తారీఖున హిందూ ఐక్యవేదిక బంద్ కి పిలుపునిచ్చాయి. దీనికి బీజేపీ పూర్తి మద్దతు తెలుపుతున్నది. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా అన్ని ప్రాంతాలలో బంద్ ని పాటించి ప్రమాద తీవ్రతను తెలియజేసేలా నిరసన వ్యక్తం చేయాలి అని వ్యాపారస్తులకు, పాఠశాలలకు, ప్రజలకు కందుల సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.

## జెన్కో సివిల్ డైరెక్టర్ అజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానందం లను కలిసి వినతి పత్రం అందజేసిన కందుల సంధ్యారాణి



గోదావరి(శుభోదయం న్యూస్ ):రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నెలకొల్పిన మొట్టమొదటి సంస్థ తరలిపోకుండా కాపాడండి - జెన్కో అధికారులతో కందుల సంధ్యారాణి జెన్కో అధికారులు సివిల్ డైరెక్టర్ అజిత్, ప్రాజెక్టు డైరెక్టర్ సచ్చిదానందం లను కలిసి రామగుండం జెన్కో సంస్థ ఎట్టి పరిస్థితుల్లో మూసివేసి ఇక్కడి నుండి తరలించవద్దు అని విజ్ఞప్తి పత్రాన్ని కందుల సంధ్యారాణి అందజేశారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ జెన్కో పరిశ్రమను రామగుండంలో మూసివేయడం వల్ల 300 ఉద్యోగుల కుటుంబాలే కాకుండా స్థానిక వ్యాపారాలు, పాఠశాలలు, రవాణా లాంటివి తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. జెన్కో అంటేనే రామగుండం పారిశ్రామిక ప్రాంతం ఏర్పడడానికి ఒక మూల స్తంభం. ప్రజలకు ఇది ఒక ఎమోషన్. జెన్కో లేకుండా రామగుండాన్ని ఊహించలేము. నిపుణులు చెప్పినట్టు ఒక 10 కోట్లు మరమ్మత్తులకు, యంత్రాలకు కేటాయిస్తే ఇంకో 5 ఏళ్లు ఫ్యాక్టరీ నడిచే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విద్యుత్ సంస్థ పెడతామని హామీ ఇచ్చిన సందర్భంగా ఆలోపు జెన్కో ని నడిపిస్తే కంపనీ కి, ఉద్యోగులకు, స్థానిక వ్యాపారులకు, ప్రజలకు మంచి జరుగుతుంది. కాబట్టి ఈ ప్రక్రియపై దృష్టి పెట్టి రామగుండం ఉద్యోగులు, ప్రజలకు త్వరిత న్యాయం చేయవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేశాను అని తెలియజేశారు. తదనంతరం జెన్కో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల నాయకులు కందుల సంధ్యారాణి కి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సతీష్, బిజెపి నాయకులు బరుపాటి నారాయణ, కూర వెంకటేష్, తిప్పని కుమార్, బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 1 ఇంక్లైయిన్ ను సందర్శించిన అర్.జి.1 ఏరియా జీఎం డి.లలిత్ కుమార్



గోదావరి(శుభోదయం న్యూస్ ): ఈ సందర్భంగా భద్రతా అవగాహన మరియు ఉత్పత్తి, ఉత్పాదకత మరియు భద్రత గురించి అధికారులతో చర్చించారు.జి.డికె 1 ఇంక్లైయిన్ గనిలో ప్రమాదాలను తగ్గించేందుకు జాగ్రత్తగా పని చేయాలని మరియు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మరియు పనులు



చేసేటప్పుడు సురక్షితమైన పద్ధతులు విధానాలను అమలు చేయాలని వారికి సూచించారు. భద్రత మరియు ఉత్పత్తిని మెరుగుపరచడానికి గని స్థాయి సమస్యలు మరియు దిద్దుబాటులు/కారకాల గురించి చర్చించారు. భూ గర్భ గనిలో దిగి .3సీమ్‌లో డిపిల్లరింగ్ ప్యానెల్‌ను తనిఖీ చేశారు. జీఎం తో పాటు డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,ఎస్. ఓ. టు జీఎం రాం మోహన్ ,ఏరియా ఇంజనీరు దాసరి వెంకటేశ్వర్ రావు, మేనేజర్ రమేష్ బాబు పాల్గొన్నారు.

## తామర పూలతో..దుర్గమ్మ దర్శనం

### వనదుర్గమ్మా..దీవించమ్మా



పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని అమ్మవారిని (కమలం) తామర పువ్వులతో విశేషంగా అలంకరణ చేశారు.ఆలయ అర్చకులు పార్థివ శర్మ ప్రత్యేక పూజలు చేశారు.వనదుర్గమ్మ..దీవించమ్మా అంటూ భక్తులు వేడుకున్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన జనసమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు డప్పు గోపి ....



అడ్డగూడూరు, (శుభోదయం న్యూస్ ):గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా జనసమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద విద్యార్థి జనసమితి రాష్ట్ర నాయకులు డప్పు గోపి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసి, ఎమ్మెల్సీగా ఎన్నికైన కోదండరాం కు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంచి, బాణసంచా కాల్చి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు గోపి మాట్లాడుతూ ఒక ఉద్యమకారుడిగా కోదండ రామ్ ని గుర్తించి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ చేసి, ప్రమాణస్వీకారం చేయించిన సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల , విద్యార్థి జన సమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రొఫెసర్ కోదండరాంకి భవిష్యత్తులో విద్యాశాఖ మంత్రి ఇవ్వాలని సీఎంని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగూడూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్,మండల కాంగ్రెస్ నాయకులు గూడెపు పాండు,గూడెపు నాగరాజు,బోడ పాండు,అఖీల్,గజ్జెల్లి క్రిష్ణ,హరీష్ డప్పు బాబు, డప్పు ముత్తయ్య, మహంకాళి అశోక్, మహేష్, డప్పు యాదగిరి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులుగా పనుమటి సైదులు....



అడ్డగూడూర్ (శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండల కేంద్రంలో శుక్రవారం రోజున తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కడియం నాగయ్య అధ్యక్షతన నేడు అడ్డగూడూర్ మండల కమిటీ అధ్యక్షులుగా పనుమటి సైదులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తదనంతరం నూతన అధ్యక్షుడు పనుమటి సైదులు మాట్లాడుతూ....తన ఎన్నికకు సహాకరించిన వారందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ రానున్న రోజుల్లో తెలంగాణ మాదిగ జర్నలిస్టుల ఫోరం అభివృద్ధికై తన వంతు సహాయ శక్తుల వరకు కృషి చేస్తానని అన్నారు.ఉపాధ్యక్షులుగా కడియం రవివర్మ, ప్రధాన కార్యదర్శిగా బాలెంల పరుశురాములు, కోశాధికారిగా బాలెంల కళ్యాణిదుర్గయ్య, కార్యదర్శిగా మందుల నర్సింహ,ప్రచార కార్యదర్శిగా నిర్మాల వెంకటేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ సభ్యులుగా పరమేష్ గూడెపు,నిర్మాల సందీప్,గూడెపు నాగరాజు,చింత సుధాకర్,బాలెంల విధ్యాసాగర్,కడియం సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతంగా రామగిరి ఖిల్లా అభివృద్ధికి చర్యలు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో(శుభోదయం న్యూస్ ): : పెద్దపల్లి జిల్లాలోని రామగిరి ఖిల్లా ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి రామగిరి ఖిల్లా అభివృద్ధి పై రివ్యూ నిర్వహించారురామగిరి ఖిల్లా పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు రామగిరి ఖిల్లా చరిత్ర ప్రాముఖ్యత తదితర అంశాల పై కలెక్టర్ ఆరా తీశారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పర్యాటకంగా రామగిరి ఖిల్లా అభివృద్ధి చేసేందుకు వీలుగా బేగంపేట నుంచి రోడ్డు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారురామగిరి ఖిల్లా అభివృద్ధి చేయడం ద్వారా మన జిల్లాలో మంచి పర్యాటక ప్రాంతం ఏర్పాటు అవుతుందని దీనికి సంబంధించి కట్టుదిట్టమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు కలెక్టర్ సూచించారుఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి శివయ్య ఈఈ పంచాయతీ రాజ్ గిరిష్ బాబు రామగిరి తహసిల్దార్ రాం చందర్ రావు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసాత్మక దాడులను వ్యతిరేకిస్తూ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో( శుభోదయం న్యూస్) ఆగస్టు 16: మైనార్టీ హిందువులపై జరుగుతున్న హింసాత్మక మారణకాండ దాడులను వ్యతిరేకిస్తూ పెద్దపల్లిలో శుక్రవారం హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంధ్ నిరసనకార్యక్రమం చేపట్టి షాపులను బంద్ చేయించారు ఈ కార్యక్రమంలో కులాలకు పార్టీలకు అతీతంగా ప్రజలు మరియు అన్ని వర్తక వాణిజ్య వ్యాపార రంగాలకి సంబంధించిన అందరూ సహకరించి విజయవంతం చేశారు పెద్దపల్లి కి చుట్టుపక్కల గ్రామాలనుంచి వచ్చిన హిందూ యువకులు ఉదయం నుంచి మధ్యహ్నం వరకు అయ్యప్పస్వామి దేవాలయం నుండి బంగ్లాదేశ్ లో హిందువులపై దహనఖండకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ నిర్వహించారు.హిందు ఐక్య వేదిక ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ మండల వ్యాపారులు నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కన్వీనార్ కవెటి రాజగోపాల్ శిలారపు పర్వతాలు తంగెడ రాజేశ్వరరావు మేకల శ్రీనివాస్ పోల్సాని సంపత్ రావు పెంద్యాల కర్ణాకర్ కుమార్ జంగ చక్రధర్ రెడ్డి మంతిని నర్సింగ్ దిలీప్ మార్వాడి మంచాల వరప్రసాద్ కమల్ శార్ద సాయి సెలక్షన్ మల్లేశం ఈర్ల శంకర్ ఎర్రోళ్ల శ్రీకాంత్ హిందు వాహిని సాయి పెంజార్ల రాకేష్ వేల్పుల రమేష్ పిట్టల వినయ్ భాస్కర్ జాపత్రి రాజేష్ ముంజ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



తనకల్లు, (శుభోదయం న్యూస్): ములకలచెరువు మండల కేంద్రంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని సనత్ కుమార్, శ్రీవాణి దంపతులు స్వగృహంలో భక్తిశ్రద్ధలతో, నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం అనంతరం సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసి తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణమాసం లో పౌర్ణమి కి ముందుగా వచ్చే శుక్రవారం వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకోవడం ఆనవాయితీగా వచ్చిందని, భక్తిశ్రద్ధలతో ఆ తల్లిని పూజించడం ద్వారా వారికి ఎలాంటి కొరత లేకుండా కటాక్షిస్తుందని




పెద్దలు చెబుతుంటారు. ఆప్యాయంగా మసులుకుంటూ పెద్దలను గౌరవిస్తూ, పిల్లలను ఆధారంగా చూస్తూ కుటుంబానికి కేంద్ర బిందువుగా ఉండే మహిళగా వరలక్ష్మీ వ్రత కథలోని చారుమతి పాత్ర కనిపిస్తుందని ఆయన అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద గౌడ్ చేతుల మీదుగా పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంసా పత్రం అందుకున్న గోలివాడ ప్రదీప్ కుమార్



రామగుండం: ఆగస్టు16, (శుభోదయం న్యూస్) స్థానిక రామగుండం కార్పొరేషన్, ఎన్టీపీసీ పట్టణానికి చెందిన గోలివాడ ప్రదీప్ కుమార్ వేస్ట్ ఆయిల్ తో పని చేసే స్టావ్ ని రూ.300ఖర్చుతో తయారు చేసి అబ్బుర పరచాడు.సమస్య ఎక్కడ ఉంటే అక్కడ అద్భుతమైన ఆవిష్కరణ ఉంటుంది. విద్యుత్ ఖర్చుల భారం కాకుండా... చెట్లను నరికి కాల్చకుండా... వేస్ట్ ఆయిల్ తో స్టవ్ ను ఉపయోగించే వినూత్నమైన ఐడియాను. రూ.300లతో వెస్ట్ ఆయిల్ స్టవ్ తయారీ..కేవలం రూ.300లతో వేస్ట్ ఆయిల్ స్టావ్ ను తయారు చేసిన ప్రదీప్ కుమార్ ను పలువురు అభినందిస్తున్నారు. చలికాలంలో వేడినీటితో స్నానం చేయడానికి అందరూ విద్యుత్ తో ఉపయోగించే వాటర్ హీటర్, గీజర్ వాడుతుంటారు. విద్యుత్ బిల్లులకు భయపడి ఇంకొందరు కట్టెలు, బొగ్గుతో ఉపయోగించే బాయిలర్లు వాడుతుంటారు. వీటికి చెక్ పెట్టడానికి తక్కువ ఖర్చులో అందరూ సులువుగా ఉపయోగించుకునేలా ప్రదీప్ కుమార్ తయారు చేసిన వేస్ట్ ఆయిల్ స్టావ్ ఆవిష్కరణ ఆలోచింపజేస్తుంది. వాహనాల్లో వాడి తొలగించిన వేస్ట్ ఆయిల్ ను ఈ స్టావ్ కోసం ఉపయోగించి... ఎంచక్కా స్టావ్ పై నీళ్లను సలసల మసిలేలా వేడి చేశాడు. స్టావ్ తయారీకి ఉపయోగించిన వస్తువులు.- వేస్ట్ ఆయిల్ స్టావ్ ఆవిష్కరణకు కేవలం రూ.300లు మాత్రమే వెచ్చించినట్టు ప్రదీప్ కుమార్ తెలిపారు. రూ.50లు విలువగల ఒక స్టీల్ మగ్, రూ.60లతో స్టీల్ పైప్, రూ.140లతో బ్లోయర్, రు.20లతో సిమెంట్, రూ.30లతో స్టావ్ స్టాండ్ కొనుగోలు చేసి, వాటితో స్టవ్ తయారు చేసినట్లు ప్రదీప్ వివరించారు. వాహనాల్లోంచి తీసేసిన పాత ఆయిల్ ను ఉపయోగించి స్టావ్ వెలిగించాడు. అచ్చం గ్యాస్ స్టావ్ మాదిరిగానే.. వేస్ట్ ఆయిల్ స్టావ్ భగభగ మంటలు వచ్చాయి. ఈ స్టవ్ పై కొప్పెరి లాంటి పాత్రలో నీళ్లు పోసి స్టావ్ పై పెట్టి వేడి చేసి చూపించాడు. తక్కువ సమయంలోనే నీళు సలసల కాగడం విశేషం.తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ , ఇంటింటా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా సరికొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, ఆవిష్కర్తలను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందించే విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో ఈరోజు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారదా గౌడ్ చేతుల మీదుగా గోలివాడ ప్రదీప్ కుమార్ గంగపుత్ర కు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఐఏఎస్ మరియు జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ సమక్షంలో ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో(శుభోదయం న్యూస్ ):పెద్దపల్లి - కునారం రైల్వే బ్రిడ్జి పనులు ఆగిపోవడంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో ఆర్డీవో మరియు తహసీల్దార్ ర్లతో సంబంధిత కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారులతో కలిసి నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పెద్దపల్లి - కూనారం రైల్వే బ్రిడ్జి నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు జాప్యం జరుగుతుందని సంబంధిత కాంట్రాక్టర్ తో మరియు గుత్తేందారులతో మాట్లాడి బ్రిడ్జి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గౌరవ ఎమ్మెల్యే కాంట్రాక్టర్ కు తెలిపారు.పెద్దపల్లి కూనారం బ్రిడ్జి పూర్తయితే జమ్మికుంట ఓదెల కాల్వ శ్రీరాంపూర్ మరియు మహాముత్తారం మండలాలకు ప్రధాన రహదారిగా మారుతుందని నిత్యం ప్రజలు పెద్దపల్లి వస్తు వెళ్తుంటారని రైల్వే గేటు వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని త్వరితగతిన బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని వారు కోరారు.సంబంధిత కాంట్రాక్టర్ నిధులు లేక బ్రిడ్జీ నిర్మాణంలో జాప్యం జరుగుతుందని తమ దృష్టికి తీసుకు వచ్చారని దానికి అనుగుణంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి మరియు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి బ్రిడ్జ్ పనులకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు అలాగే దానికి సంబంధించిన భూ సేకరణ గురించి జిల్లా కలెక్టర్ తో బ్రిడ్జ్ నిర్మాణ స్థలంలోనే మాట్లాడి త్వరగా కార్యాచరణ చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ119 కోట్ల 50 లక్షల వ్యయంతో పెద్దపల్లి కూనారం రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రభుత్వం నిర్మిస్తుందని శ్రీరాంపూర్ వైపుగా 28 స్లాబ్ లు 150 మీటర్ల అప్రోచ్ పెద్దపల్లి వైపుగా 18 స్లాబ్ లు 145 మీటర్ల అప్రోచ్ తో పనులు జరుగుతున్నాయని తెలిపారు.పెద్దపల్లి కూనారం ఆర్.ఓ.బీ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ నెల రోజుల వ్యవధిలో పూర్తి చేయాలని కలెక్టర్ గారితో కలిసి ఎమ్మెల్యే సంబంధిత రెవెన్యూ అధికారులను ఆదేశించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు విడుదలైన నేపథ్యంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలని వచ్చే వానాకాలం నాటికి నాణ్యతతో కూడిన ఆర్.ఓ.బీ పూర్తి చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధికారులు పెద్దపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి గంగయ్య పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్ ఆర్ & బి ఈ.ఈ భావ్ సింగ్ సంబంధిత అధికారులు మరియు పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 87వ వార్డ్ లో స్వతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): గాజువాక నియోజకవర్గం వడ్లపూడి 87వ వార్డ్ లో స్వతంత్ర్య సమరయోధులు , మాజీ మంత్రివర్యులు సర్దార్ గౌతు లచ్చన్న 115వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)



పాల్గొని ముందుగా విగ్రహానిక పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని. అలాంటి వ్యక్తి గురించి ఎంత మాట్లాడినా తక్కువేనన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రాజన్ రాజ్, వార్డ్ అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, గెద్దాడ రాంబాబు, బొడ్డ సన్యాసి, బొట్టా ప్రకాష్, పోతల కృష్ణ,గెద్దాడ అప్పారావు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తనకల్లు వద్ద మినీ ఐచర్ వాహనం బోల్తా, ఒకరికి గాయాలు

తనకల్లు, (శుభోదయం న్యూస్ ): తనకల్లు మండలం గంగసాని పల్లి దగ్గర మినీ ఐచర్ వాహనం ఫంక్షర్ అయ్యి అదుపుతప్పి బోల్తా పడింది. టమోటాలను నల్లచెరువు మండలం ఓరువాయి గ్రామం నుండి మదనపల్లె కు తీసుకుని పోతున్న వాహనం అదుపుతప్పి గంగసానిపల్లి దగ్గర బోల్తా పడింది. ఈ ఘటనలో ఒరువాయి కి చెందిన 18 ఏళ్ల బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ బాలున్నీ వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్ తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన వందేమాతరం టీం సభ్యులను మండల ప్రజలు అభినందించారు.

## ప్రవేట్ పాఠశాలల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నా ఎమ్మెల్యేలు



సత్తెనపల్లి, (శుభోదయం న్యూస్ ):ప్రైవేట్ స్కూల్ యాజమాన్య ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీ నారాయణ,భాష్యం ప్రవీణ్.సత్తెనపల్లి పట్టణం వెంకటేశ్వర గ్రాండ్ నందు ఏర్పాటుచేసిన ప్రైవేట్ పాఠశాలల సత్తెనపల్లి,పెదకూరపాడు నియోజకవర్గాల స్కూల్స్ మరియు డైరెక్టర్ల ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు.శ్రీ కన్నా లక్ష్మీనారాయణ, పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం డైరెక్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు వివిధ హెూదాలో ఉన్న నియోజకవర్గ పట్టణ నాయకులు,టిడిపి, బిజెపి,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జ్వరాల బారిన పడకుండా దోమలను నివారించే ప్రయత్నం చెయ్యాలి

### ఉత్తరాంధ్ర జిల్లాల, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన, వాడచీపురుపల్లి ,తిక్కవానిపాలెం ,నాయుడుపాలెం, ముత్యాలమ్మపాలెం, పంచాయతీలకు సంబంధించిన విషయం, మొన్న పడే వర్షాలకు, ప్రతి ప్రాంతం, ప్రతి గ్రామాల్లో కూడా,లేత పసురు గడ్డి, ఎక్కువగా పుట్టడం వల్ల,అక్కడక్కడ, గుంటల, కాలువలు, నీరు నిలవ ఉండడం వల్ల, ప్రతి ప్రాంతంలో తాటిపండ్లు సీజన్ వల్ల, ఎక్కడపడితే అక్కడ దోమలు, ఎక్కువగా ఉన్నాయి, అందువలన, ఆయా పంచాయతీలకు సంబంధించిన ప్రజలు, మహిళలు, చిన్నారులు, మలేరియా జ్వరాలు, డెంగ్యూ జ్వరాలు బారిన పడుతున్నారు. దయచేసి ఈ విషయాన్ని పంచాయితీ పరిపాలన అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉమ్మడి ప్రభుత్వ పరిపాలన అధికారులు, ఈ సమస్యను పరిష్కరించి ప్రజలు జ్వరాల బారిన పడకుండా దోమలను నివారించడానికి, ఆయా ప్రాంతాలలో దోమల మందులు, స్ప్రేయింగ్, పాగింగ్,కొట్టి దోమలను అరికట్టాలని, ఉత్తరాంధ్ర జిల్లాల, బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కే కృష్ణం నాయుడు ఈ నాలుగు పంచాయతీలకు సంబంధించిన ఉమ్మడి అధికార పార్టీ,పరిపాలన అధికారులకు, ఆమోదం చేస్తూ డిమాండ్ చేశారు.

## రైతు రుణమాఫీపై.. సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తే ఆయన చిరాకులో ఉన్నట్టు అర్థమవుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం చెప్పేవరకు భాక్రానంగల్ ప్రాజెక్టు తెలంగాణలో ఉందని తమకు తెలియదని సెటైర్లు వేశారు. కొడంగల్‌లో అయినా, వేరే ఏ ఊర్లోనైనా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరిగిందని చెబితే తాను రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. దీనిపై మీడియా చర్చకు రావాలన్నారు. "మీరూ (సీఎం రేవంత్) చేసిన రుణమాఫీ నిజమైతే.. నీ నియోజకవర్గానికే మీడియాతో కలిసి వెళ్దాం. ఒక్క రైతు వేదికలో వంద శాతం రుణమాఫీ జరిగిందని ఒక్క రైతు చెప్పిన నేను రాజకీయాలను వదిలేస్తా. సీఎంకు దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని ఛాలెంజ్ చేస్తున్నా. సెక్యూరిటీ లేకుండా ప్రజల్లోకి వెళితే రేవంత్ రెడ్డిని ప్రజలు ఫుట్బాల్ ఆడుతారు. సగం కూడా రుణమాఫీ చేయకుండా మొత్తం సంపూర్ణంగా రుణమాఫీ చేశామని చెబితే అది సంపూర్ణంగా దిగజారటమే. రుణమాఫీ పచ్చి మోసం, పచ్చి దగా. రైతులను మోసం చేసినందుకు సీఎం పై చీటింగ్ కేసు పెట్టాలె. రేవంత్ రెడ్డి పిచ్చి, పిచ్చి మాటలు మానేయాలి. నువ్వు రైతుల దగ్గరకు పోతే వాళ్లు నీతో చెడుగుడు ఆడుతారు. ఇంత దిగజారుడు ముఖ్యమంత్రి, దివాళా తీసిన ముఖ్యమంత్రిని ఎక్కడ చూడలేదు" అని కేటీఆర్ అన్నారు. రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ దుయ్యబట్టారు. ఈ వ్యవహారంలో రైతులను మోసం చేసినందుకు రేవంత్‌పై చీటింగ్ కేసు పెట్టాలన్నారు. సీఎం మాటలు చూస్తే మానసిక పరిస్థితి మీద అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమైనా కుటుంబ సభ్యులు ఆయన్ను సరిగ్గా చూసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నేరాలు, ఘోరాలు జరుగుతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాటి మాటికి ఢిల్లీ వెళ్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ఇప్పటి వరకు 19 సార్లు సీఎం ఢిల్లీ వెళ్లారని, తనకు తెలిసి ఇదో రికార్డ్ అని అన్నారు. కేసీఆర్ తన పదేళ్ల పాలనలో ఇన్నిసార్లు ఢిల్లీ పోయినట్టు లేదన్నారు. పాపం సీఎం రేవంత్ ఇంకెన్నిసార్లు వెళ్లాలో అని కేటీఆర్ సెటైర్ వేశారు. ప్రభుత్వ టీచర్లను పట్టుకుని సీఎం స్థాయి వ్యక్తి ఇంటర్, డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లు అని మాట్లాడటం సరికాదని మండిపడ్డారు.

## రాజ్యాంగ పదవిలో ఉండీ ఆర్థిక వ్యవస్థ నాశనానికి ప్రయత్నం..

### రాహుల్ గాంధీని ఉద్దేశించేనా..



**న్యూఢిల్లీ,:** భారత ఆర్థిక వ్యవస్థను నాశనం చేసేందుకు "రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి" ప్రయత్నిస్తున్నారని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. యూఎస్ షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ నివేదికపై రాహుల్ గాంధీ చేస్తున్న వ్యాఖ్యల గురించే ఆయన ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సెబీ చీఫ్ మాధబి పూరి బుచ్‌ని లక్ష్యంగా చేసుకుని ఇటీవల హిండెన్‌బర్గ్ ఓ రిపోర్టుని విడుదల చేసింది. ఆమెకు అదానీ గ్రూపులో షేర్స్ ఉన్నాయని ఆరోపించింది.అయితే, ఈ ఆరోపణల్ని సదరు కంపెనీ తిప్పికొట్టింది. బీజేపీ నేతలు కూడా ఈ రిపోర్టును కొట్టిపారేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేందుకు కొందరు విదేశీ శక్తులతో చేతులు కలిపి పనిచేస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. శుక్రవారం నేషనల్ లా యూనివర్సిటీ (ఎన్ఎల్‌యు)లో న్యాయ విద్యార్థులను ఉద్దేశించి ధన్‌ఖర్ మాట్లాడుతూ, భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి ఒక కథనాన్ని తీసుకువచ్చారని దీని గురించి తాను చాలా ఆందోళన చెందుతున్నానని అన్నారు. "గత వారంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి బాగా ప్రచారం పొందిన మీడియాలో ప్రకటించినప్పుడు నేను చాలా ఆందోళన చెందాను. మన ఆర్థిక వ్యవస్థ నాశనం చేసే కథనానికి మద్దతు ఇస్తూ, సుప్రీంకోర్టు సుమోటోగా విచారించాలని అభ్యర్థించిన సమయంలో నేను చాలా ఆందోళన చెందాను" అని ధన్‌ఖర్ అన్నారు. దేశ శ్రేయస్సు కంటే పక్షపాతం మరియు స్వప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చే శక్తులను తుదముట్టించాలని ఆయన యువతను కోరారు. మన దేశం కంటే పక్షపాత్రం, స్వప్రయోజనాలు ఎక్కువగా భావించే శక్తుల్ని తిప్పికొట్టాలని సూచించారు. గతంలో హిండెన్ బర్గ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలని రాహుల్ గాంధీ కోరాడు. రాహుల్ గాంధీ పేరుని తీయకుండా ధన్‌ఖర్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనిపిస్తోంది.

### ఏపీ సీఎంతో టాటా గ్రూప్ చైర్మన్ భేటీ..

## పెట్టుబడులపై కీలక నిర్ణయం..




**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో సమావేశం అయ్యారు టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్.. పారిశ్రామిక అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు, ప్రణాళికలు అందించేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది రాష్ట్ర ప్రభుత్వం.. దేశంలో పేరున్న పారిశ్రామిక వేత్తలు, ఆయా రంగాల నిపుణులతో టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు కానుంది.. సీఎం చంద్రబాబు చైర్మన్‌గా, టాటా గ్రూప్ చైర్మన్ చంద్రశేఖరన్ కో-చైర్మన్‌గా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయనున్నారు.. పారిశ్రామికాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై ఈ టాస్క్ ఫోర్స్ పనిచేయనుంది.. ఇక, అమరావతిలో సీఐఐ భాగస్వామ్యంతో స్టేట్ ఆఫ్ సెంటర్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ సంస్థ ఏర్పాటుకు నిర్ణయం. ఈ సంస్థ ఏర్పాటులో భాగస్వామికానుంది టాటా గ్రూప్. రాష్ట్రంలో పెట్టుబడుల అంశంపై టాటా గ్రూప్ ఛైర్మన్‌తో చర్చలు జరిపారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, స్వర్ణాంధ్రప్రదేశ్- విజన్ 2047 రూపకల్పన అంశాలపై సమావేశంలో చర్చకు వచ్చాయి.. 2047 నాటికి ఏపీని నంబర్ వన్ ప్లేస్‌లో నిలపడమే లక్ష్యంగా చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఇక, ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మేధావులు, పరిశ్రమల ప్రముఖులు సభ్యులుగా స్వర్ణ ఆంధ్రప్రదేశ్ ఏ 2047 ఆర్థికాభివృద్ధి కోసం టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.. చంద్రశేఖరన్ ఈ టాస్క్‌ఫోర్స్‌కు కో-ఛైర్‌గా ఉంటారని ప్రకటించడానికి నేను సంతోషిస్తున్నాను అన్నారు.. ఎయిర్ ఇండియా, విస్తారాతో ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచే అంశంపై చంద్రశేఖరన్ తో చర్చించాం. వివిధ రంగాలలో అనేక ఇతర కంపెనీల భాగస్వామ్యం కల్పించే అంశం పైనా చర్చించామని వెల్లడించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

## జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




**న్యూఢిల్లీ,:** జమ్మూకాశ్మీర్ కి సంబంధించి తొలిసారి ఎన్నికలు జరుగనున్నాయి. తాజాగా ఎన్నికలకు సంబంధించి చీఫ్ ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ ని విడుదల చేశారు. హర్యానా, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో సెప్టెంబర్ అక్టోబర్ నెలల్లో ఎన్నికలు జరుగనున్నాయి. ముఖ్యంగా ఆర్టికల్ 370 రద్దు తరువాత జమ్మూ కాశ్మీర్ లో తొలిసారిగా ఎన్నికలు జరుగుతున్నాయి. మూడు దశల్లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 01న జమ్మూ కాశ్మీర్ లో ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో అక్టోబర్ 01న ఎన్నికలు జరుగనున్నాయి. హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. అక్టోబర్ 04న జమ్మూ కాశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు విడుదల చేయనున్నారు. ఒకే విడుతలో హర్యానాలో ఎన్నికలు నిర్వహించడం గమనార్హం. కానీ జమ్మూ కాశ్మీర్ లో మాత్రం మూడు విడుతల్లో ఎన్నికలు జరుగనున్నాయి.

# సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం



ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు పూర్తయింది. సమిష్టి పోరాటంతో వైసీపీ విధ్వంస పాలనకు చరమగీతం పాడిన కూటమి ప్రభుత్వం, ప్రజలు ఆశించినట్టుగా స్వర్ణాంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నది. సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తున్నది. అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం ల్యాండ్ టైటిల్ చట్టం రద్దు, పేదలకు పింఛను పెంపు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన నిర్వహణ లాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతీరోజు అధికారులతో సమీక్షలు జరుపుతూ, శ్వేతపత్రాలు విడుదల చేసి ప్రజలకు వాస్తవాలు వివరిస్తున్నారు. మద్యం, మట్టి, మైనింగ్, ఇసుక ఇలా ప్రకృతి సంపదనంతా దోచేసుకున్న వైసీపీ నేతల అక్రమాలను సాక్ష్యాధారాలతో వెలుగులోకి తీసుకొస్తున్నారు. గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దడానికి నిత్యం కృషి చేస్తున్నారు. సంపద సృష్టి, ఉపాధి కల్పనకు దోహదపడేలా పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పిస్తున్నారు. తద్వారా నైపుణ్య యువతకు రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కూడా సహకారం అందిస్తుండడంతో త్వరితగతిన రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో తీసుకెళ్లడానికి అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక పోయినా ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్లు ఒకటో తేదీనే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఇచ్చే ఏర్పాట్లు చేయడంలో సఫలీకృతం అయ్యారు. ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు పడే ఏర్పాట్లు చేశారు. అన్న క్యాంటీన్లు తిరిగి




తెరుచుకునేలా ఆదేశాలు జారీ చేశారు. పేదలకు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు అందించడంతో పాటు, ఉపాధి హామీ పథకం కింద మరో రూ.30 వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. రూ.1,29,972 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో నీటిపారుదలకు, సంక్షేమానికి పెద్దపీట వేశారు. జలవనరుల శాఖకు రూ.13,308 కోట్లు, సంక్షేమానికి రూ.15,140 కోట్లు కేటాయించి తమ ప్రభుత్వ లక్ష్యాన్ని చెప్పకనే చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశమై పదేళ్లుగా అపరిష్కృతంగా ఉండిపోయిన విభజన సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలోని నాయకులు, అధికారులు కుమ్మక్కై రాష్ట్రాన్ని ఎలా దోచుకున్నారో, ప్రజలపై ఎంత ఆర్థిక భారాన్ని మోపారో గణాంకాలతో సహా శ్వేతపత్రాల రూపంలో ప్రజలు ముందు పెట్టింది కూటమి ప్రభుత్వం. వాటి ప్రకారం జగన్ పాలనలో అప్పులు, చెల్లింపుల భారం రూ.9,74,556 కోట్లు. వివిధ విభాగాలకు పెండింగ్ బకాయిలు రూ.1,35,224 కోట్లు. ఒక్క విశాఖలోనే 121 ఎకరాల విలువైన ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి తెచ్చింది రూ.1,914 కోట్లు. ఇలా వివిధ రకాలుగా జగన్ పాలనలో జరిగిన ఆర్థిక విధ్వంసం మొత్తం విలువ రూ.12,93,261 కోట్లు. విద్యుత్ రంగానికి జరిగిన నష్టం రూ.1.9 లక్షల కోట్లు. ఇదే సమయంలో గత ప్రభుత్వం వివిధ శాఖలకు చెందిన కోట్లాది రూపాయలను దారి మళ్లించిన వివరాలు కూడా బయటపెట్టారు. వాటి ప్రకారం కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధుల్లోంచి రూ.5,500 కోట్లు వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించింది. వాటిలో పంచాయితీలకు సంబంధించినవే రూ.3,198 కోట్లు. మిగతా రూ.2,302 కోట్లు జిల్లా, మండల పరిషత్తులకు ఇచ్చినవి. పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గత ఐదేళ్ళలో వివిధ పథకాల కింద రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో రూ.1,355 కోట్లు దారి మళ్లించారు. గ్రామాల్లో ప్రతీ ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు అమర్చేందుకు ఉద్దేశించిన జల్ జీవన్ మిషన్ పథకానికి నాబార్డు నుంచి రుణంగా తీసుకున్న రూ.700 కోట్లను జగన్ ప్రభుత్వం మళ్లించింది. 2023-24లో తీసుకున్న ఈ రుణానికి రాష్ట్ర వాటా సమకూర్చకుండా పక్కదారి పట్టించింది. లక్షకు పైగా జనాభా గల పట్టణాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు అమృత్ పథకం 1.0, 2.0 కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,639.43 కోట్లలో రూ.840.67 కోట్లనే వైసీపీ ప్రభుత్వం విడుదల చేసింది. మిగతా రూ.798.76 కోట్లను దారి మళ్లించేసింది. ఈ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద ఇవ్వవలసిన రూ.574.71 కోట్లను ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. ఒక్క సాక్షి పత్రికకు ప్రకటనల రూపంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం దోచిపెట్టిన సొమ్ము అక్షరాలా రూ.403 కోట్లు. టీడీఆర్ బాండ్ల రూపంలో రూ.2వేల కోట్లకు పైగా కమీషన్ల రూపంలో నొక్కేశారు. ఒక్క ఏపీ ఫైబర్ నెట్ సంస్థలోనే రూ.151 కోట్లకు ఎలాంటి బిల్లులు కనిపించడం లేదంటే వైసీపీ ప్రభుత్వ దోపిడీని అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే, మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించింది కూటమి ప్రభుత్వం. గంజాయి సాగుని నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొనేలా చర్యలు చేపడుతున్నారు. గత ఐదేళ్ళలో రాష్ట్రాభివృద్ధికి సైంధవుడిలా అడ్డుపడిన జగన్‌రెడ్డి అండ్ కో... అధికారం కోల్పోయినా కూడా ప్రజా తీర్పును గౌరవించకపోగా, ఇప్పటికీ కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచే కార్యక్రమాలనే చేస్తున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌ల నిరంతర కృషికి అందరూ అండగా నిలబడాలి. జగన్ భ్రష్ట విధానాల కారణంగా అతలాకుతలమైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే పనిలో అందరూ భాగస్వాములు కావాలి.

# ఎన్నాళ్లకెన్నాళ్లకు ఈ ప్రజాస్వామ్య పరిమళం!



ఇటీవల తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రజాస్వామ్య పరిమళం తెలుగు సమాజాన్ని ఆహ్లాదపరిచింది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి మీద బీఆర్ఎస్ నాయకులు చేసే అతిపెద్ద విమర్శ 'ఆయన పెద్దగా చదువుకోలేదు, ఆయనకు ఏం తెలియదు' అన్నది. కానీ ఆయన ప్రజాస్వామిక విలువలను, సమాజాన్ని బాగా చదివి ఆకళింపు చేసుకున్న, నిఖార్సైన విద్యాధికుడని ఈ అసెంబ్లీ సమావేశాలు నిరూపించాయి. 2004 నుంచి 2009 దాకా ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ప్రధాన ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు మధ్య పోటాపోటీ వాతావరణాన్ని ప్రతిబింబించేది. రాష్ట్ర సమస్యలు, అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఇద్దరికీ అవగాహన ఉండటంతో సుదీర్ఘ చర్చలు సాగేవి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అంశం కూడా ఆ చర్చల్లో ప్రధానపాత్ర అయ్యింది. ఇక 2009 తర్వాత ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అన్నదే అతి ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రులు ఎందరు మారినా ప్రధాన అజెండా ప్రత్యేక తెలంగాణ అంశమే. ఈ అంశం నుంచే తిరుగులేని నాయకుడిగా ఎదిగిన కేసీఆర్ హయాంలో తెలంగాణలో పాలన ప్రజాస్వామ్యబద్ధంగా జరుగుతుందని ప్రజలు ఆశించారు. ఉద్యమంలోంచి పుట్టిన పార్టీకి నాయకుడిగా ఎదిగిన పెద్దమనిషి ప్రజాస్వామ్య విలువల్ని కాపాడుతారని తెలంగాణ సమాజం భావించింది. కానీ 2014-2023 మధ్య తెలంగాణ అసెంబ్లీలో ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. "మీకేం తెల్వదు.... సోయి లేదా.... తెల్వకుండా మాట్లాడకు.... ఏయ్ నే చెప్తున్నాగా వినండి... నాకన్నా ఎక్కువ తెలుసా..." బహిరంగ సభల్లో మాట్లాడే ఈ భాష తెలంగాణ అసెంబ్లీలో 2014-2023 మధ్య తరచుగా వినిపించేది. ప్రతిపక్షం అంటే గౌరవం ఏ మాత్రం ఉండేది కాదు. వారికి బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్న భావనతో ఏకంగా సభలో ప్రతిపక్షమే లేకుండా చేయడానికి జరిగిన ప్రయత్నాలను చూశాం. సందర్భం ఏదైనా, సమస్య ఏదైనా ఇదొక్కటే ధోరణిగా కేసీఆర్ ముఖ్యమంత్రి హయాం నడిచిపోయింది. అసెంబ్లీలోనే అనుకుంటే పొరపాటుబీ సభ బయటకు వచ్చాక కూడా అదే ధోరణి! ఏ జర్నలిస్ట్‌కూ సభలో జరిగిన దాని గురించి అడిగే అవకాశమే లేదు. ఏదైనా సందర్భంలో జర్నలిస్ట్‌ల నుంచి ప్రశ్నలెదురైనా, "ఏంటయ్యా... ఏం ప్రశ్న అది... నీకు తలకాయ ఉందా? నువ్వు ఏ ఛానెల్లో పని చేస్తున్నావు... నాకు తెల్వదులే నువ్వు చెప్పు..." ఇలా అహంకారపూరిత సమాధానాలతో దాదాపు దశాబ్ద కాలం వెళ్లిపోయింది. తెలంగాణ సమాజ ఆకాంక్షలకు తగ్గట్టుగా 2023లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కొత్త ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్‌రెడ్డి హయాంలో ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రతి అసెంబ్లీ సమావేశంలోనూ స్పష్టంగా కనిపించింది. ప్రతిపక్షం ఏ ప్రశ్న వేసినా ముఖ్యమంత్రి లేదా ఒకరిద్దరు ముఖ్యులు మాత్రమే అందరి తరఫున సమా ధానాలు చెప్పే ధోరణికి ఫుల్‌స్టాప్ పడింది. ప్రతి మంత్రిత్వశాఖ తరఫున ఆయా మంత్రులే లేచి నిక్కచ్చిగా, స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో తమ ప్రభుత్వ వైఖరిని చెప్పగలిగే పరిస్థితి వచ్చింది. ఈ వ్యవహారం కన్నుల పండుగగా అనిపించింది. కేసీఆర్ కాలంలో జరిగిన దానికి పూర్తి భిన్నంగా అవసరమైన సందర్భాల్లో మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడ్డం కొందరికి ఆశ్చర్యం కూడా కలిగించింది. ఈ విషయంలో సీఎంతో పాటు శాసన సభ వ్యవహారాలను పర్యవేక్షించిన మంత్రి డి. శ్రీధర్‌బాబు గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాలి. ఇక ప్రభుత్వ విధానాలు, సమస్యలు, పరిష్కారాల విషయంలో అధికారపక్షంలో వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వేచ్ఛగా మాట్లాడడం కొత్తగా తెలంగాణ అసెంబ్లీలో కనిపించిన దృశ్యం. ఎప్పుడూ రాజకీయ ప్రయోజనం కలిగించే పాపులర్ అంశాలే కాకుండా సమాజానికి అత్యవసరమైన విద్య, వైద్యం తదితర అంశాలపై క్షుణ్ణంగా చర్చ జరగడం ఆరోగ్యకరమైన సంకేతం. విద్యా, ఉపాధి రంగాలపై కేవలం సుదీర్ఘ చర్చలకే పరిమితం కాకుండా బడ్జెట్ కేటాయింపుల విషయంలోనూ అదే అనుకూలత ప్రస్ఫుటంగా కనిపించింది. విద్య, వైద్యం, ఉపాధి మాత్రమే కాదుబీ తెలంగాణ సమాజానికి అవసరమైన ప్రతి రంగం మీద సావధానంగా, నిశితంగా, క్షుణ్ణంగా చర్చలు జరిగాయి. అంతకన్నా ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. అదేమిటంటే- ఈ చర్చల్లో ప్రధాన ప్రతిపక్షం భాగస్వామి అయింది అనడం కన్నా అయ్యేలా ప్రభుత్వం చూసుకుంది అని చెప్పొచ్చు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించే ఏ ప్రశ్న వచ్చినా అధికారపక్షం దూకుడు ధోరణితో సభను ఇంకాస్త వేడెక్కించి అంశాన్ని పక్కదోవ పట్టించేది. అదీ కాకుంటే సభ నుంచి ప్రతిపక్ష సభ్యుల్ని బలవంతంగా బయటకు పంపేది. ఒక దశలో అధికార పక్షాన్ని ప్రశ్నించి ప్రయోజనం లేదనే పరిస్థితిలో ప్రతిపక్ష సభ్యులే నిర్వీర్యం అయ్యే వాతావరణం కల్పించారు. ఇలా ఎన్నో టక్కుటమార విద్యలతో నాడు అధికారపక్షం ముందుకు నడిచింది. అందుకు పూర్తి భిన్నంగా రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ అసెంబ్లీ నడుస్తోంది. తనకే సర్వం తెలుసు అనుకునే నాయకులకు పూర్తి భిన్నంగా సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహారశైలి వుంది. ఆయన సభలో మాట్లాడుతున్నప్పుడు పదేపదే సంబంధిత మంత్రులు, ఆయా ప్రాంతాల, వర్గాల, శాసనసభ్యుల పేర్లను ప్రస్తావించడం, వారి అభిప్రాయాలకు విలువివ్వడం చూశాం. ఈ పరిణతి లేక అధికారపక్షం నుంచి ప్రతిపక్షానికి పడిపోయిన బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ కనీసం ఆ బాధ్యతలు కూడా సరిగా నిర్వర్తించలేక సభకు దూరంగా వుండటాన్ని తెలంగాణ సమాజం జాగ్రత్తగా గమనిస్తోంది. పేరుకు విద్యావంతులైన వాళ్లు కింద పడ్డా పైచేయి తమదే అంటున్నారు. నిజంగా సమాజాన్ని చదువుకున్న విద్యాధికులు పై మెట్టులో ఉన్నప్పటికీ వినయంగా ఉంటున్నారు. తెలంగాణ సమాజానికి ప్రస్తుతం ఇలాంటి నాయకత్వమే అవసరం. ఈ బీజాలు భవిష్యత్తులో బలమైన, నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణ నమూనాకి బాటలేస్తాయి.

# వరలక్ష్మీ వ్రతం ప్రాశస్త్యం ఈజీగా చేసుకోవాలంటే..



శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఈ వ్రతాన్ని చేసుకోవడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. ఈ వ్రతం గురించి సాక్షాత్తూ పరమేశ్వరుడే పార్వతీదేవికి చెప్పినట్టు 'స్కాంద పురాణం' పేర్కొంటోంది. భక్తుల పాలిట వరాల కల్పవల్లి అయిన వరలక్ష్మి రూప, గుణ విశేషాలన్నీ శ్రీసూక్తంలో ప్రస్తావితమై ఉన్నాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు వరలక్ష్మీ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. "వర'అంటే శ్రేష్ఠమైన అని అర్థం కూడా ఉంది.

### సిద్ధ లక్ష్మీ మోక్ష లక్ష్మీ జయలక్ష్మీ సరస్వతి
### శ్రీ లక్ష్మీ వరలక్ష్మీశ్చ ప్రసన్న మమ సర్వదా

కార్యసిద్ధి, సంసారబంధ విమోచనం వల్ల సిద్ధించే మోక్షం, ఆటంకాలను అధిగమించి పొందే జయం, విద్య, సంపద, శ్రేష్ఠత... ఇవన్నీ వరలక్ష్మీ స్వరూపమైన సద్గుణాలు. ఆ గుణాలను పొందడానికి ఉద్దేశించినదే వరలక్ష్మీ వ్రతం. అంతటి విశిష్టమైన ఈ వ్రతాన్ని ఆచరించి, లక్ష్మీ అనుగ్రహాన్ని పొందడానికి తగిన ప్రవర్తన కలిగి ఉండాలని చారుమతి పాత్ర ద్వారా శ్రీ వరలక్ష్మీ వ్రతకథ చెబుతోంది.

ఈ వ్రతం రోజు చదివే వరలక్ష్మీ కథలో.. సాక్షాత్తూ లక్ష్మీ దేవే కలలో సాక్షాత్కరించి, వ్రత విధానాన్ని వివరించడం.. గృహిణిగా చారుమతి ఆదర్శనీయతకు నిదర్శనం. నిస్వార్థత, తోటివారికి మేలు కలగాలనే మనస్తత్వం, ఎలాంటి భేదభావాలు లేకుండా అందరినీ కలుపుకొని పోయే సహృదయత కలిగిన వారినే లక్ష్మీదేవి అనుగ్రహిస్తుందని ఈ కథ తెలియజేస్తోంది. ఈ లక్షణాలను అందరూ అలవరచుకోవాలనే సందేశాన్ని ఇస్తోంది.

### పూజా విధానం..

భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవి. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తం ఉంటే చాలు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైంది. ఈ వ్రతాన్నిచేయడంవల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలుకలుగుతాయి. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి. సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయి. 'వర' అంటే శ్రేష్ఠమైన అనే అర్థం కూడా ఉంది. శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం రోజున తెల్లవారుజామునే నిద్రలేచి, అభ్యంగన స్నానాన్ని ఆచరించాలి. ఇంటికి ఈశాన్య భాగంలో ఆవుపేడతో అలికి ముగ్గులు పెట్టి, మండపాన్ని ఏర్పాటుచేసుకోవాలి. ఇంటి ఆచారాన్ని బట్టి కలిశం ఏర్పాటు చేసుకుని పూజ చేసుకోవడం లేదా అమ్మవారి ఫొటో లేదా రూపును తెచ్చుకుని పూజించాలి. పూజాసామగ్రి, తోరాలు, అక్షతలు, పసుపు గణపతిని ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలి.

### తోరం తయారు చేయు విధానం..

తెల్లటి దారాన్ని ఐదు లేక తొమ్మిది పోగులు తీసుకుని దానికి పసుపు రాయాలి. ఆ దారానికి ఐదు లేక తొమ్మిది పూలు కట్టి ముడులు వేయాలి. అంటే ఐదు లేక తొమ్మిది పోగుల దారాన్ని ఉపయోగించి, ఐదు లేక తొమ్మిదో పువ్వులతో ఐదులేక తొమ్మిది ముడులతో తోరాలను తయారుచేసుకుని, పీఠం వద్ద ఉంచి పుష్పాలు, పసుపు, కుంకుమ, అక్షతలు వేసి, తోరాలను పూజించి ఉంచుకోవాలి. ఆవిధంగా తోరాలను తయారుచేసుకున్న తరువాత పూజకు సిద్ధంకావాలి.

### ఆ రోజు వీలుకాకపోతే..

శ్రావణమాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్నిఆచరించాలి. ఆ రోజున వీలుకాకపోతే తరువాత వచ్చే శుక్రవారాలలో కూడా ఈవ్రతాన్ని చేయకోవచ్చు. వరలక్ష్మీ వ్రతానికి ఆదిదేవతయైన లక్ష్మీదేవి ఒకనాటి రాత్రి సమయంలో చారుమతికి కలలో సాక్షాత్కరించింది. సువాసినులందరూ చేసే ప్రాభవ వ్రతం. 'శ్రీ వరలక్ష్మీ నమస్తు వసుప్రదే, సుప్రదే' శుక్రవారం రోజున జరుపుకునే వరలక్ష్మీవ్రతంతో ధన, కనక, వస్తు,వాహనాది సమృద్ధులకు మూలం. శ్రావణ శుక్రవార వ్రతాలతో పాపాలు తొలిగి లక్ష్మీ ప్రసన్నత కలుగుతుంది.

### కేవలం వరాల కోసం కాదు..

లక్ష్మీ పూజ అంటే కేవలం ధన, కనక, వస్తు రూపాలను అర్థించడానికి కాదు... భావ దారిద్ర్యాన్ని తొలగించాలని ప్రార్థించడానికి. మంచి గుణాలు, సంపద, ఉత్సాహం, కళాకాంతులు, ఆనందం, శాంతం, పెద్దల పట్ల గౌరవం, సామరస్యం, మంచి మనస్తత్వం, లోకహితాన్ని కోరుకోవడం.. ఇవన్నీ లక్ష్మీప్రదమైన లక్షణాలు. వాటిని కోరుకుంటూ లక్ష్మీ పూజ చేసి ఆ తల్లి అనుగ్రహాన్ని పొందాలి.

## బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది అబద్ధం.. అలాంటి చర్చ లేదు..



**హైదరాబాద్, :** బీజేపీ లో బీఆర్ఎస్ విలీనం అనేది శుద్ధ అబద్ధమని.. అలాంటి చర్చ బీజేపీ లో లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ నేతలు ఏమైనా మాట్లాడుకుంటునరేమో.. దాన్ని బట్టి కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ ఉండొచ్చని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ మమ అనిపించిందని మండిపడ్డారు. పూర్తి స్థాయి లో రుణమాఫీ ఈ ప్రభుత్వం చేయలేదు.. ప్రజల్ని రైతుల్ని సీఎం మోసం చేశారని అన్నారు. హైడ్రా పేరుతో అడ్డగోలుగా కూల్చివేతలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. అడ్డగోలుగా కూలగొట్టి అధికారం వారికి ఎవరు ఇచ్చారన్నారు. పరిధిలో ఉన్న భూములు ప్రభుత్వ భూములు కాదు.. అవి రైతులవి అన్నారు. అప్పట్లో ఎందుకు నిర్మాణాలకు అనుమతి ఇచ్చారన్నారు. ఇక పై నిర్మాణాలకు అనుమతులు ఇవ్వొద్దన్నారు. - లోపల ప్రాంతాల విలీనం అనేది ఏదో గీతలు గీసినట్టు ఉండకూడదు అన్ని అధ్యయనం చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. బీజేపీ గ్రాఫ్ ఏమీ పడిపోలేదు ఒక్కో సారి ఒక్కోలా ఉంటుందన్నారు. పార్టీ అధ్యక్ష మార్పు పై నాకు ఎలాంటి సమాచారం లేదు పార్టీ చూసుకుంటుందని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడుల విషయం లో గతం లో కేటీఆర్ మాట్లాడినట్టే రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని తెలిపారు. వేల కోట్ల పెట్టుబడులు అనేది తప్పన్నారు. లోకల్ వారిని ప్రోత్సహించాలన్నారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనంపై సీఎం చిట్ చాట్..



**హైదరాబాద్, :** బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయడం తథ్యమని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు తన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు ఖండించినా.. అది ఎప్పటికీ జరుగి తీరుతుందని అన్నారు. విలీనం అయిన వెంటనే కేసీఆర్ కు గవర్నర్ పదవి, కేటీఆర్ కు కేంద్రమంత్రి పదవి వస్తుందని అన్నారు. రాష్ట్రంలో హరీష్ రావు ప్రతిపక్ష నేత అవుతారని అన్నారు. విలీనం, పదవులు రాగానే.. కవితకు నాలుగు రాజ్యసభ సీట్లతో సమానంగా బెయిల్ వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీలు బీజేపీలో విలీనమయ్యే అవకాశం ఉందని రేవంత్ వ్యాఖ్యానించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఫుల్ బిజీ షెడ్యూల్ లో ఉన్నారు. ఈరోజు ఢిల్లీలో ఫాక్స్‌కాన్-యాపిల్ మ్యానుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమావేశమయ్యారు. ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటన పెట్టుబడులే లక్ష్యంగా సాగిన సంగతి తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి సొంత దేశంలో వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఫాక్స్‌కాన్-యాపిల్ మాన్యుఫ్యాక్చరర్స్ కంపెనీ ప్రతినిధులతో భేటీ అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగంలోని పెద్దలను కూడా కలిసే అవకాశం ఉందని తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ లు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ చర్చించనున్నారు. వరంగల్‌లో జరిగే రైతు కృతజ్ఞత సభకు రాహుల్ గాంధీని సీఎం ఆహ్వానించనున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోనియాను ఆహ్వానించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో రెండు మూడు రోజుల పాటు సీఎం రేవంత్ ఢిల్లీలోనే ఉండనున్నారు.

## సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు..! బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు



**అమరావతి,:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం మార్పుపై హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంగా పుట్టపర్తి కాకుండా హిందూపురాన్ని జిల్లా హెడ్ క్వార్టర్ గా చేయాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు బాలయ్య.. ఈ రోజు తన నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.. స్వయంగా టిఫిన్ వడ్డించారు.. ఆ తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీబిజీగా గడిపారు.. అయితే, ఈ పర్యటనలోనే ఆయన హిందూపురంను జిల్లా కేంద్రంగా మార్చాలనే ప్రతిపాదనలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్టు వెల్లడించారు.. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.. అంతేకాదు.. సత్యసాయి జిల్లా పేరులో ఎలాంటి మార్పు చేయకుండా.. జిల్లా హెడ్ క్వార్టర్ ను హిందూపురం చేయాలంటూ గతంలోనే బాలకృష్ణ ఆందోళన చేపట్టిన విషయం విదితమే.. తాజాగా బాలకృష్ణ వ్యాఖ్యలతో మరోసారి సత్యసాయి జిల్లా కేంద్రం మార్పు తప్పదా? అనే చర్చ నడుస్తోంది. కాగా, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్లో ఒక జిల్లా జిల్లాల పునర్వ్యవస్థీకరణ భాగంగా 2022లో పాత అనంతపురం జిల్లాలో నుండి ఈ జిల్లా ఏర్పడింది. జిల్లా కేంద్రం పుట్టపర్తిగా నిర్ణయించారు.. అయితే, శ్రీ సత్య సాయి జిల్లాలో పెద్ద పట్టణంగా హిందూపురం ఉంది.. దాంతో.. అప్పటి నుంచి అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న నందమూరి బాలకృష్ణ.. హిందూపురంను శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంగా చేయాలని డిమాండ్ వినిపిస్తూ వస్తున్నారు. మరి, ఇప్పుడు ప్రభుత్వం కూడా మారడంతో అటువైపు అడుగులు పడతాయేమో చూడాలి.

## కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం.. పీసీసీ చీఫ్ గా కేటీఆర్..!



అతి త్వరలో కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనం తథ్యం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విలియం అనంతరం కేసీఆర్ కు ఏఐసీసీ, కేటీఆర్ కు పీసీసీ చీఫ్, కవితకు రాజ్యసభ సీటు ఖాయం అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకుని పదవులు పంచుకున్న చరిత్ర ఆ పార్టీల సొంతం. అయితే కవిత బెయిల్ కు, బీజేపీకి ఏం సంబంధం లేదు. బీఆర్ఎస్ ను వీలీనం చేసుకుంటే బెయిల్ వస్తుందనడం మూరత్వం. ఆప్ పార్టీని విలీనం చేసుకుంటేనే సిసోడియాకు బెయిల్ వచ్చిందా అని ప్రశ్నించిన బండి.. బాధ్యతాయుత పదవుల్లో ఉంటూ న్యాయస్థానాలపై బురదచల్లుతురా అని అన్నారు. కవిత బెయిల్ పై కావాలనే బీజేపీపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుంది. అయితే కాళేశ్వరం, డ్రగ్స్, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో కేసీఆర్, కేటీఆర్ లను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు అని అడిగిన బండి.. నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తానన్నట్లుంది కాంగ్రెస్, బీఆర్ఎస్ తీరు అని తెలిపారు.

# కార్ ఆసుపత్రిలో విధ్వంసం

## అర్ధరాత్రి వేళ లోపలికి చొరబడి రెచ్చిపోయిన దుండగులు

### కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో దాడి

### సీసీటీవీ కెమెరాలు, వైద్య పరికరాలు ధ్వంసం

### పోలీసుల్ని వెంటాడి వారిపైకి రాళ్లు రువ్విన వైనం

### హత్య కేసు ఆధారాల మాయానికి ప్రయత్నం

### ఇప్పటిదాకా 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు




కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య వ్యవహారం మరో మలుపు తిరిగింది. యువ వైద్యురాలు శవమై కనిపించిన ప్రభుత్వ ఆర్.జి.కార్ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో దుండగులు వీరంగం సృష్టించారు. బుధవారం అర్ధరాత్రి తర్వాత ఆసుపత్రి ప్రాంగణంలోకి చొరబడ్డారు. అడ్డొచ్చిన నర్సులను నెట్టేశారు. కర్రలు, ఇటుకలు, ఇనుప రాడ్లతో వార్డుల్లో విధ్వంసానికి దిగారు. ఎమర్జెన్సీ, ఔట్ పేషెంట్స్ వార్డులు, నర్సింగ్ స్టేషన్, మెడిసిన్ స్టోర్‌లో పరికరాలు, ఔషధాలను చిందరవందర చేశారు. హత్య కేసు ఆధారాలు చెరిపేసేందుకు ప్రయత్నించారు. సీసీటీవీ కెమెరాలను పగులగొట్టారు. జూనియర్ డాక్టర్లు నిరసన వ్యక్తం చేస్తున్న వేదికను సైతం ధ్వంసం చేశారు. ఆ సమయంలో అక్కడ పోలీసులు పరిమిత సంఖ్యలోనే ఉండడంతో విధ్వంసాన్ని అడ్డుకోలేకపోయారు. పై అధికారులకు సమాచారం చేరవేయడంతో అదనపు బలగాలు రంగంలోకి దిగాయి. పోలీసుల రాకను గమనించిన దుండగులు రాళ్లు విసిరారు. దాంతో పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో అక్కడి నుంచి పరారయ్యారు. 40 మందికిపైగా దుండగులు నిరసనకారుల రూపంలో ఆసుపత్రిలోకి ప్రవేశించారని పోలీసు అధికారులు చెప్పారు. రాళ్ల దాడిలో పోలీసు వాహనంతోపాటు మరో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయని తెలిపారు. కొందరు పోలీసులు గాయపడ్డారని వెల్లడించారు. ఇప్పటిదాకా 12 మంది దుండగులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు.

### రోగుల హాహాకారాలు

ఆసుపత్రి వార్డుల్లో దుండగులు వీరవిహారం చేస్తుండడంతో రోగులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బయటకు పరుగులు తీశారు. చికిత్స పొందకుండానే కొందరు సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. విలువైన వైద్య పరికరాలు, ఔషధాలను దండుగులు ఎత్తుకుపోయినట్లు తెలిసింది. విధ్వంసం జరుగుతున్న సమయంలో ఆసుపత్రిలో విధుల్లో ఉన్న పోలీసులు చేతులెత్తేశారు. ప్రాణభయంతో పరుగులు తీశారు. నర్సులకు కేటాయించిన వార్డుల్లో ఆశ్రయం పొందారు. తమను దాచిపెట్టండి అంటూ ఇద్దరు పోలీసులు వేడుకున్నారని ఓ నర్సు చెప్పారు.

### నిరసన వ్యక్తం చేసిన డాక్టర్లు, నర్సులు

ప్రభుత్వ ఆసుపత్రిలో దుండగుల వీరంగం పట్ల డాక్టర్లు, నర్సులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో బైఠాయించారు. తమకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తమపై దాడులను సహించే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. పోలీసుల సమక్షంలోనే దుండగులు రెచ్చిపోయారని, తమపై చెయ్యి చేసుకున్నారని ఆరోపించారు. తమ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసి, ఉద్యమాన్ని విరమించుకొనేలా చేయాలన్నదే వారి ప్రయత్నమని చెప్పారు. ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు.

### దుమ్మెత్తిపోసుకున్న మమత, బీజేపీ

ఆస్పత్రి విధ్వంసంపై మమత, బెంగాల్ బీజేపీ నేతలు పరస్పరం దుమ్మెత్తిపోసుకున్నారు. సీపీఎం, బీజేపీ కార్యకర్తలే విధ్వంసానికి పాల్పడ్డారని మమత ఆరోపించగా, అది ఆమె పంపిన తృణమూల్ గూండాల పనేనని బీజేపీ తిప్పికొట్టింది. ఆమె రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. ఆస్పత్రి విధ్వంస ఘటన పౌర సమాజానికి సిగ్గుచేటని బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనంద బోసు అన్నారు. దాన్ని తీవ్రంగా ఖండించారు.

### వైద్యుల దేశవ్యాప్త సమ్మె

వైద్యురాలి హత్యకు నిరసనగా శనివారం వైద్యుల దేశవ్యాప్త సమ్మెకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. అత్యవసర సేవలకు మినహాయింపు ఉంటుందని తెలిపింది. మరోవైపు దీనిపై నిరసనలు కొనసాగించాలని ఫోర్డా నిర్ణయించింది. తమ డిమాండ్లను పరిష్కారంపై కేంద్ర మంత్రి నుంచి జేపీ నడ్డా లిఖితపూర్వక హామీ ఇవ్వనందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొంది.

### సీబీఐ దర్యాప్తు వేగవంతం

వైద్యురాలి కేసులో సీబీఐ అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. గురువారం బాధితురాలి తల్లిదండ్రులతో మాట్లాడి హత్యపై వివరాలు సేకరించారు. ఆమె స్నేహితుల గురించి ఆరా తీశారు. కార్ ఆసుపత్రి వైద్యులతోనూ మాట్లాడారు. మాజీ మెడికల్ సూపరింటెండెంట్, వైస్ ప్రిన్సిపాల్, ప్రిన్సిపాల్, ఛెస్ట్ డిపార్టుమెంట్ చీఫ్‌ను విచారించారు.

# మళ్లీ తెరపైకి పౌరస్మృతి




వరసగా మూడోసారి గద్దెనెక్కిన తర్వాత ఎర్రకోట బురుజులపై నుంచి చేసిన తొలి ప్రసంగంలో ప్రధాని నరేంద్ర మోదీ కీలకమైన అంశాలు ప్రస్తావించారు. అందులో ప్రధానమైనది ఉమ్మడి పౌరస్మృతి(యూసీసీ). ఇప్పుడున్న 'మతతత్వ పౌరస్మృతి' స్థానంలో 'సెక్యులర్ పౌరస్మృతి' రావా ల్సిన అవసరం ఉందన్నది మోదీ నిశ్చితాభిప్రాయం. నిజానికి ఇదేమీ కొత్త కాదు. ఇంతక్రితం సైతం పలు సందర్భాల్లో యూసీసీ గురించి ఆయన మాట్లాడారు. నిరుడు జూన్‌లో మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో జరిగిన బీజేపీ కార్యకర్తల సదస్సులో దీనిపై ఆయన గొంతెత్తారు. ఆ మాటకొస్తే పూర్వపు జనసంఘ్ నుంచీ బీజేపీ దీన్ని తరచూ చెబుతోంది. కనుక ఇందులో కొత్త ఏమున్నదని అనిపించవచ్చు. అయితే గతంలో ప్రస్తావించటానికీ, ఇప్పుడు మాట్లాడటానికీ మధ్య మౌలికంగా వ్యత్యాస ముంది. గత పదేళ్ల నుంచి ఆయన ఎన్డీయే ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్నా బీజేపీకి సొంతంగానే పాలించగల సత్తా ఉండేది. ఇప్పుడు కూటమి పక్షాలపై ఆధారపడక తప్పనిస్థితి వచ్చింది. ప్రధాని తాజా ప్రసంగంలో ఇంకా అవినీతి, మహిళల భద్రత, ఒకే దేశం-ఒకేసారి ఎన్నికలు వంటివి కూడా చోటుచేసుకున్నాయి. నిజానికి ఎర్రకోట బురుజు ప్రసంగం లాంఛనమైన అర్థంలో విధాన ప్రకట నేమీ కాదు. కానీ రాగల అయిదేళ్ల కాలంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం చేయదల్చుకున్నదేమి టన్న విషయంలో ఆయన స్పష్టతతో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. మనం పూర్తి స్థాయి సెక్యులర్ దేశంగా మనుగడ సాగించాలని తొలి ప్రధాని నెహ్రూ మొదలు కొని స్వాతంత్ర్యోద్యమ నాయకులందరూ భావించారు. యూసీసీ గురించి రాజ్యాంగ నిర్ణాయక సభలో లోతైన చర్చే జరిగింది. రాజ్యాంగసభ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సైతం యూసీసీ ఉండితీరాలని కోరుకున్నారు. సభ్యుల్లో కొందరు వ్యతిరేకిస్తే... అనుకూలంగా మాట్లాడినవారిలో సైతం కొందరు ఇది అనువైన సమయం కాదన్నారు. ఎందుకంటే అప్పుడున్న పరిస్థితులు భిన్నమైనవి. దేశ విభజన సమయంలో ఇరుపక్కలా మతోన్మాదులు చెలరేగిపోయారు. నెత్తురుటేర్లు పారించారు. పరస్పర అవిశ్వాసం, అపనమ్మకం ప్రబలటంతో ఇళ్లూ, వాకిళ్లూ, ఆస్తులూ అన్నీ వదిలి లక్షల కుటుంబాలు ఇటునుంచి అటు... అటునుంచి ఇటూ వలసబాట పట్టారు. అదే సమయంలో పాకి స్తాన్ ఆవిర్భావానికి కారకుడైన మహమ్మద్ అలీ జిన్నా మరింత రెచ్చగొట్టే ప్రకటన చేశారు. భారత్‌లో ముస్లింలకు మనుగడ ఉండబోదని, వారిని అన్ని విధాలా అణిచేస్తారని దాని సారాంశం. అలాంటి సమయంలో యూసీసీని తీసుకొస్తే అనవసర అపోహలు బయల్దేరి పరిస్థితి మరింత జటిలమవుతుందని అందరూ అనుకున్నారు. అందువల్లే హక్కుల్లో భాగం కావాల్సిన యూసీసీ కాస్తా 44వ అధికరణ కింద ఆదేశిక సూత్రాల్లో చేరింది. ఆ సూత్రాలన్నీ ప్రభుత్వాలు నెరవేర్చాల్సిన అంశాలు. అయినా ఇతర అధికరణాల అమలు కోసం వెళ్లినట్టుగా కోర్టుకు పోయి వాటి అమలుకు ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరటం సాధ్యం కాదు. అందువల్లే సుప్రీంకోర్టు వివిధ తీర్పుల్లో యూసీసీని తీసుకురావలసిన అవసరాన్ని పాలకులకు గుర్తుచేసి ఊరుకుంది. చిత్రమేమంటే పర స్పర పూరకాలు కావలసిన హక్కులూ, ఆదేశిక సూత్రాలూ కొన్ని సందర్భాల్లో విభేదించుకుంటాయి. ఉదాహరణకు 25 నుంచి 28వ అధికరణ వరకూ పౌరులకుండే మత స్వేచ్ఛ గురించి మాట్లాడ తాయి. ఆదేశిక సూత్రాల్లో ఒకటైన యూసీసీపై చట్టం తెస్తే సహజంగానే అది మత స్వేచ్ఛను హరించినట్టవుతుంది. కనుక ఈ రెండింటి మధ్యా సమన్వయం సాధించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఇలా చేయకతప్పలేదు. 'రాజ్యాంగ మౌలిక స్వరూపం' ప్రభావితం కాని రీతిలో ఆ పని చేయాలి. ఆ సంగతలా ఉంచి యూసీసీ తీసుకురాదల్చుకుంటే ఇస్లామ్‌ను అనుసరించేవారికి మాత్రమే కాదు... హిందూ, క్రైస్తవ, పార్సీ మతస్థులపైనా ప్రభావం పడుతుంది. కొంత హెచ్చుతగ్గులు ఉండొచ్చుగానీ దాదాపు అన్ని మతాలూ స్త్రీల విషయంలో వివక్షాపూరితంగానే ఉన్నాయి. ముఖ్యంగా వ్యక్తిగత (పర్సనల్) చట్టాలకొచ్చేసరికి ఇది బాహాటంగా కనబడుతుంది. వీటి మూలాలు వందలు, వేల ఏళ్ల నుంచి పరంపరగా వస్తూవున్న సంప్రదాయాల్లో ఉండటం, మారు తున్న కాలానికి అనుగుణంగా సవరించుకోవటానికి సిద్ధపడకపోవటం సమస్య. వివాహం, విడా కులు, పునర్వివాహం, వారసత్వం, ఆస్తి హక్కు, బహుభార్యాత్వం వంటి అంశాల్లో స్త్రీలకు వివక్ష ఎదురవుతోంది. అయితే రాజ్యాంగం హామీ ఇచ్చిన లింగసమానత్వం లేని పక్షంలో అలాంటి చట్టా లను సుప్రీంకోర్టు కొట్టివేసిన సందర్భాలున్నాయి. పార్శీల్లో అన్య మతస్థుణ్ణి పెళ్లాడిన మహిళలకు వారసత్వ ఆస్తిలో భాగం ఇవ్వరు. పార్శీ పురుషుడికి అది వర్తించదు. అన్ని అంశాలనూ సవివరంగా చర్చించేందుకూ... అన్ని మతాచారాల వివక్షను తొలగించటానికీ సిద్ధపడుతున్నారన్న అభిప్రాయం కలిగిస్తే యూసీసీ రూపకల్పన సమస్యేమీ కాదు. దానికి ముందు మైనారిటీల విశ్వాసం పొందాలి. కోల్‌కతాలో ఇటీవల మహిళా జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం, హత్య నేపథ్యంలో మహిళల భద్రత అంశాన్ని మోదీ ప్రస్తావించారు. ఇక భారత్‌లో అవినీతి పెచ్చుమీరిందని గణాంకాలు వెల్లడి స్తున్న నేపథ్యంలో కఠినంగా ఉంటామన్న సంకేతాలిచ్చారు. కానీ అలాంటి ఆరోపణలున్న నేతలు బీజేపీలోనో, దాని మిత్రపక్షంగానో ఉన్నప్పుడూ... వారిపై కేసుల దర్యాప్తు మందగిస్తున్నప్పుడూ దీన్ని జనం ఎంతవరకూ విశ్వసించగలరన్నది ఆలోచించుకోవాలి. మొత్తానికి యూసీసీ అంశాన్ని ప్రధాని మరోసారి తెరపైకి తెచ్చారు. ఈ విషయంలో దేశవ్యాప్తంగా ఎటువంటి స్పందన వస్తుందో, ఎన్డీయే కూటమిలోని ఇతర పక్షాల వైఖరి ఏ విధంగా ఉంటుందో ముమ్ముందు తెలుస్తుంది.

# నాలుగు దశాబ్దాలైనా అదే కథ!



గత నెల 27న జరిగిన నీతి ఆయోగ్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్, బిహార్, హిమాచల్‌ప్రదేశ్, జార?ండ్, పుదుచ్చేరి రాష్ట్రాల ముఖ్యమంత్రులు గైర్హాజరయ్యారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హాజరయినా తన ఉపన్యాసం పూర్తికాక ముందే మైక్ కట్ చేశారని వాకౌట్ చేశారు. సరిగ్గా నలభై సంవత్సరాల క్రితం ఇటువంటి సంఘటన జరిగిన సందర్భం ఒకటి గుర్తుకొస్తున్నది. జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా నాయకత్వాన గల మంత్రివర్గాన్ని రద్దు చేసి, ఆయన బావ జి.ఎం. షాను ముఖ్యమంత్రిని చేసింది అప్పటి ఇందిరాగాంధీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం. దానిపై నలుగురు కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు చరణ్‌సింగ్, చంద్రశేఖర్, జూ పట్నాయక్, వాజ్‌పేయి వంటి 19 మంది ప్రతిపక్ష నేతలు ఎన్టిఆర్ అధ్యక్షతన ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో జూలై 10న సమావేశమై ఈ దుందుడుకు చర్యను ఖండిస్తూ తీర్మానించి, ఈ దుశ్చర్యను సరిదిద్దవలసిందిగా రాష్ట్రపతి జ్ఞాని జైల్‌సింగ్‌ను కలిసి వివరించాలని నిర్ణయించారు. ఆ తరువాత 12వ తేదీన జాతీయ అభివృద్ధి మండలి సమావేశం జరిగింది. దానికి ముఖ్యమంత్రుల ఉపన్యాసాన్ని ముందుగానే తయారుచేసి, దానిని ముద్రించి అచ్చుప్రతులను కూడా కేంద్ర ప్రభుత్వానికి, ప్రణాళికా సంఘానికి అందజేయాలి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ప్రణాళికా శాఖ, ఆర్థిక శాఖ అధికారులతోనూ చర్చించి, ఎన్టిఆర్ ఉపన్యాసాన్ని రూపొందించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఇందిరాగాంధీ ముందుగా అధ్యక్షోపన్యాసం చేశాక, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులుగా ఉన్న శంకరరావు చవాన్ మాట్లాడారు. అకారాది క్రమంలో తొలుత మాట్లాడిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టిఆర్ ముందుగా రూపొందించిన ఉపన్యాసాన్ని పక్కన పడేసి, జేబులో నుంచి చిన్న కాగితాన్ని తీసి రాజకీయ ఉపన్యాసం మొదలుపెట్టారు. "జమ్మూ కాశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని కేంద్రం కుట్ర చేసి పడగొట్టి, జి.ఎం. షాకు పట్టం గట్టడాన్ని తీవ్రంగా ఖండించి, ఈ దుందుడుకు దూకుడులో లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులైన జగ్‌మోహన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. తరువాత సర్కారియా కమిషన్ సిఫార్సుల ప్రకారం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను పునర్నిర్వచించాలని రాజకీయ ఉపన్యాసం చేశారు. ఇటువంటి రాజకీయ ఉపన్యాసాలకు, చర్చలకు ఇది వేదిక కాదని, చర్చలను తప్పుతోవకు మళ్లించవద్దని, ప్రధాని పదే పదే హెచ్చరించినా, తన ధోరణిలోనే ఉపన్యాసాన్ని కొనసాగించి, కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేశారు. ఎన్టిఆర్ ఉపన్యాసాన్ని అడ్డుకోరాదని ప్రధానితో వాదించిన ముగ్గురు ముఖ్యమంత్రులు- జ్యోతిబసు, రామకృష్ణ హెగ్డే, నృపేన్ చక్రవర్తి- కూడా ఎన్టిఆర్‌తో పాటే వాకౌట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులు కూడా సమావేశం నుంచి ముఖ్యమంత్రితో బయటకు రావడానికి లేస్తే, వారిని కూర్చోమని ఎన్టిఆర్ సైగ చేశారు. తరువాత సమావేశం ప్రతిపక్ష ముఖ్యమంత్రుల బాధ్యతారహిత ప్రవర్తనను ఖండిస్తూ తీర్మానం చేసింది. సమావేశంలో ప్రధాని, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు గుసగుసలాడుకొని వాకౌట్ చేసిన ముఖ్యమంత్రులకు సహాయకులుగా వచ్చిన ఆయా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా సమావేశం నుంచి బయటకు వెళ్లాలని ప్రకటించారు. రాజకీయ ఉపన్యాసం సంఘటనతో ఇందిరాగాంధీ అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. అసలే అంతంత మాత్రంగా ఉన్న కేంద్ర-రాష్ట్ర సంబంధాలు మరింత సంక్లిష్టమయ్యాయి. కొద్ది రోజులకే ఎన్టిఆర్ గుండె శస్త్రచికిత్సకు అమెరికా వెళ్లడం, ఆయన అక్కడుండగానే ఇక్కడ ఆగస్టు సంక్షోభం ఏర్పడడం, స్వాతంత్ర్య దినోత్సవం నాటికి హైదరాబాద్‌కు చేరుకున్న ఎన్టిఆర్‌కు ఇటువంటి పరిస్థితి ఎదురవడం- ఈ పరిణామాలన్నీ చూశాం. చివరిగా చెప్పవచ్చేదేమంటే నలభై ఏళ్లుగా అదే కథ నడుస్తున్నది.